



# రబి 2024-25 యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :

కలెక్టర్ సముదాయం నందు వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రబీ 2024 25 సంబంధించి ఆక్షన్ ప్లాన్, ఖరీఫ్ , రబీ 2023 24 మరియు ఖరీఫ్ 202425 సర్మ చెల్లింపులు


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 7, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు





2 లో..

# ఒంటరి పోరుకు.. సై..!

## ప్రణాణాళికలు సిద్ధం చేసుకుంటున్న రాజకీయపక్షాలు

- గట్టి పోటీ ఇచ్చేందుకు కార్యాచరణ
- బీసీలకు ప్రాధాన్యత కల్పించేందుకు కాంగ్రెస్ నిర్ణయం
- ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడతామంటున్న ప్రతిపక్షాలు
- హామీల అమలు కాంగ్రెస్ గెలుపునకు బాటలు వేస్తాయంటున్నా పార్టీ శ్రేణులు
- గ్రామ పంచాయతీల ఏకగ్రీవంపై కాంగ్రెస్ ఫోకస్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. ముందుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని భావించిన వివిధ పార్టీల శ్రేణులు వ్యూహాలను సిద్ధం చేసుకున్నారు. పక్క కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్న తరుణంలో ముందుగా ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ మంత్రులు పేర్కొనడంతో ఒక్కసారిగా వివిధ పార్టీల శ్రేణుల్లో ఆందోళన ప్రారంభమైంది. తిరిగి తమ కార్యాచరణను మార్పు చేసుకుని అందుకు అనుగుణంగా పావులు కదుపుతున్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను వివిధ పార్టీల నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఆదిపత్యాన్ని చాటుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఎలాగైనా సరే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు గెలుచుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. నోటిఫికేషన్ వెలువడగానే కథనరంగంలోకి దూకేందుకు సిద్ధంగా ఉన్నారు. రిజర్వేషన్ల ప్రక్రియ తేలాల్సి ఉంది.




2 లో..

# ఎమ్మెల్సీ ఎన్నికలకు 4వ రోజు..
# 15 నామినేషన్లు

**కరీంనగర్, ప్రభాతవార్త:**

మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గురువారం 15 నామినేషన్లు దాఖలయ్యాయి.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 12 మంది నామినేషన్ వేయగా, టీచర్స్ ఎమ్మెల్సీకి ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థుల నుండి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామినేషన్లు స్వీకరించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి సంగారెడ్డి జిల్లా కంది మండలానికి చెందిన లంటు చంద్రశేఖర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీకి నామినేషన్ వేయగా కరీంనగర్ లోని విద్యానగర్ కు చెందిన యాదగిరి శేఖర్ రావు తరఫున పచ్చునూరి సురేందర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి నామినేషన్ దాఖలు చేశారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన మేకల అక్షయ్ కుమార్,

# గ్రామంలోని పిల్లలు ప్రభుత్వ బడిలోనే చదవాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- చీర్లవంచలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల, తంగళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



2 లో..

**తంగళ్లపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

గ్రామంలోని పిల్లలు ప్రభుత్వ బడిలోనే చదివేలా చూడాలని, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం చీర్లవంచ పరిధి తెనుగువారిపల్లె లోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, గ్రామంలోని రోడ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని పంచాయితీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం తరగతి గదులు, మధ్యాహ్నం భోజనం సిద్ధం చేస్తుండగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. వాటర్ ప్యూరిఫైర్, ఫ్యాన్లు మరమ్మతులు

## ఎమ్మెల్సీ ఎన్నికలకు నాల్గవరోజు 15 నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి..)

నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం చిట్టాపూర్ కు చెందిన అబ్బగోని అశోక్ గౌడ్, నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం పడగల్ గ్రామానికి చెందిన దేవతి శ్రీనివాస్, నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం పెరుందేవి గూడేనికి రైకల సైదులు, జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం గుండం పల్లికి చెందిన గుయ్య సాయి కృష్ణమూర్తి, కరీంనగర్ నగరానికి చెందిన ఎడ్ల సాయి కృష్ణప్రియ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి నామినేషన్లు దాఖలు చేశారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు చెందిన దొడ్ల వెంకటేశం, మంచిర్యాల జిల్లా తిరుమలగిరి కాలనీకి చెందిన కొమిరెడ్డి మహేష్, నిజామాబాద్ కు చెందిన గడ్డం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం కొసునూరు పల్లికి చెందిన వేముల విక్రమ్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ కి నామినేషన్ వేశారు. అదేవిధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి మెదక్ జిల్లా టేకుమల్ మండలం ఎల్లుపేట గ్రామానికి చెందిన మామిడి సుధాకర్ రెడ్డి, సికింద్రాబాద్ ఈస్ట్ మారేడుపల్లికి చెందిన మల్కా కొమురయ్య, సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం న్యూ మల్కాపూర్ కు చెందిన వై. అశోక్ కుమార్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీకి నామినేషన్ దాఖలు చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి ఇదివరకే నామినేషన్ వేసిన ఆదిలాబాద్ జిల్లా యాపల్ గూడాకు చెందిన మంచి కట్ల ఆశమ్మ మరో రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. ఇదివరకే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి నామినేషన్ వేసిన మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడేనికి చెందిన కంటే సాయన్న మరో సెట్ నామినేషన్ సమర్పించారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీకి ఇదివరకే నామినేషన్ దాఖలు చేసిన కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన సిలివేరి శ్రీకాంత్ మరో సెట్ నామినేషన్ అందజేశారు. గురువారం వరకు పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు కలిపి మొత్తం 28 మంది నామినేషన్ దాఖలు చేశారు. అందులో 21 మంది గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి, ఏడుగురు టీచర్స్ ఎమ్మెల్సీకి నామినేషన్ వేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు..

## ఒంటరి పోరుకు సై

(మొదటి పేజీ తరువాయి..)

కాగా జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన పార్టీలు ఒంటరి పోరాటం చేసేందుకు సిద్ధమవుతున్నాయి. అధికార కాంగ్రెస్ మంచి ధీమాతో ఉంది. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసినందున స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తమను ఆదరిస్తారని ధీమాతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, మహాలక్ష్మి, గృహ జ్యోతి పథకాలను అమలు చేయడంతో పాటు కుల గణన, ఎస్సీ వర్గీకరణ ఆమోదం తదితర పథకాలను అమలు చేస్తున్న ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తారని కాంగ్రెస్ భావిస్తుంది. తమ పార్టీ అభ్యర్థుల గెలుపును ప్రజలు గెలిపించి తీరుతారని గట్టి నమ్మకంతో కాంగ్రెస్ ఉంది. ఇప్పటికీ పథకాల అమలు కొనసాగుతూనే ఉంది. కాంగ్రెస్ మాత్రం ఒంటరిగానే పోటీ చేసేందుకు సిద్ధమైంది. గ్రామాల్లో గ్రౌండ్ ఏర్పాటు చేసుకుంటున్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా తప్పని పరిస్థితుల్లో వామపక్ష పార్టీలతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకునే అవకాశం లేకపోలేదు. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున ఎక్కడ రాజీ పడాల్సిన అవసరం లేదని ధీమాలో కాంగ్రెస్ ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి లబ్ధి పొందే దిశగా కాంగ్రెస్ శ్రేణులు ప్రణాళికను రూపొందించుకున్నారు. ఈ మేరకు హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలతో ఏర్పాటుచేసిన సమావేశంలో పలు సూచనలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యంగా పనిచేసే పార్టీ ఆధిక్యతను చాటాలని సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఎక్కువ స్థానాల్లో ఏకగ్రీవం అయ్యేలా చూడాలని ఆయన ఎమ్మెల్యేలకు సూచించారు . ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆయా నియోజకవర్గాల్లో అందరిని కలుపుకుపోతూ గెలుపు పై ఫోకస్ పెట్టాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నందున ప్రజలకు వివరించాలని కోరారు. సమన్వయంతో పనిచేస్తూ స్థానిక సమరంలో కాంగ్రెస్ జెండా ఎగిరేలా చూడాలన్నారు. సిపిఎం కూడా స్థానిక ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయనుంది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఒంటరి పోరు విషయమై స్పష్టత ఇచ్చారు. వామపక్షాలు బలంగా ఉన్నచోట పరస్పర సహకారంతో ముందుకు వెళ్తామని జాన్ వెస్లీ స్పష్టం చేశారు. దీంతో సిపిఎం కూడా స్థానిక సమరంలో ఒంటరిగానే బరిలోకి దిగనుంది. ఉమ్మడి జిల్లాలో పలు నియోజకవర్గాల్లో వామపక్షాలు బలంగానే ఉన్నాయి. ఈ క్రమంలో ఒంటరి పోరు చేయడంతో పాటు కాంగ్రెస్ వైఫల్యాలను స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు వివరించి లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తుంది. అభ్యర్థుల గెలుపు ఓటములను శాసించే ఓట్లు వామపక్షాలకు ఉన్నాయని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి పోరాడుతాం అంటున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో వామపక్ష వేదిక ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కాగా టిఆర్ఎస్ కూడా ఒంటరిగానే పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అధికారం కోల్పోయిన తర్వాత భారత రాష్ట్ర సమితి గ్రామాల్లో కొంతమేరకు ప్రభావం తగ్గింది. భారత రాష్ట్ర సమితి నాయకులు ఎక్కువ శాతం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ క్రమంలో బి ఆర్ ఎస్ కు మద్దతు తెలిపేందుకు జతకట్టేందుకు ఏ పార్టీ ముందుకు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. రాజకీయ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ వైఫల్యాలపై బి ఆర్ ఎస్ పోరాటం సాగిస్తుంది. గ్రామాల్లో పోటీ చేసేందుకు టిఆర్ఎస్ కు అభ్యర్థులు ఉన్నప్పటికీ బలమైన పోటీ ఇస్తారా అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. ఇప్పటికే భారత రాష్ట్ర సమితి అగ్ర నాయకత్వం కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శల వర్షం కురిపిస్తుంది. 6 గ్యారంటీలు, కుల గణన, ఎస్సీ వర్గీకరణ తదితర అంశాల విషయంలో టిఆర్ఎస్ అడ్డంగా మాట్లాడుతున్న సంగతి తెలిసిన విషయమే. ఏ మేరకు స్థానిక సమరంలో కాంగ్రెస్ను భారత రాష్ట్ర సమితి ఢీకొడుతుందో వేచి చూడాల్సిందే. మరో జాతీయ పార్టీ భారతీయ జనతా పార్టీ సైతం ఒంటరిగా పోటీకి సిద్ధమవుతుంది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి బిజెపి ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. స్థానిక సమరంలో ఒంటరిగానే పోటీ చేసి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి లబ్ధి పొందేందుకు బిజెపి సిద్ధమైంది. గ్రామ గ్రామాన, మండలాల్లో బిజెపి కమిటీలను ఎన్నిక చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలోనే కమిటీలను ఎన్నిక చేసి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో ఆధిక్యతను చాటుకునేందుకు ప్రణాళికతో బిజెపి శ్రేణులు ముందుకు వెళ్తున్నారు.

పార్టీ పరమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై అవగాహన కల్పిస్తున్నారు. బిజెపి కూడా ఒంటరిగా పోటీ చేయడంతో పాటు ప్రధాన పార్టీ అయినా కాంగ్రెస్ను ఢీకొట్టేందుకు అన్ని రకాల చర్యలను తీసుకుంటుంది.

కాంగ్రెస్ 4 ప్రతిష్టాత్మక పథకాల అమలు పైలెట్ గ్రామాలకు అమలు చేసిందంటూ ప్రజలకు వివరించేందుకు బిజెపి సిద్ధమయింది. పథకాలు పైలెట్ ప్రాజెక్టు గ్రామాలకు మాత్రమే అందుతాయని మిగిలిన గ్రామాలకు ఇప్పట్లో చేరడం కష్టమని ప్రజలకు వివరించేందుకు చైతన్యపరిచేందుకు ప్రయత్నిస్తుంది.

బిజెపి ప్రయత్నాలు ఏ మేరకు కలుస్తాయో వేచి చూడాలి. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు ఒంటరిగానే బరిలోకి దిగనున్నాయి.

## ఇంటి పన్నులను 100 వసూలు చేయాలి

### ఎంపీడీవో భాస్కరరావు

ప్రభాతవార్త ఎలిగేడు

గ్రామాల్లో 100 ఇంటి పన్నులను వసూలు చేయాలని ఎంపీడీవో భాస్కరరావు అన్నారు గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు ఉపాధి హామీ పనులు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నర్సరీల నిర్వహణ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అంశాలపై సమీక్ష చేశారు నర్సరీలలో షెడ్ నైట్ ఏర్పాటు ప్రైమరీ బెడ్లు విత్తనాల మొలక శాతం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు సెగ్రిగేషన్ షెడ్యూల్ నిర్వహణ సిగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ విజిబుల్ క్లీన్ నెస్ పై చర్చించారు ఈ సమావేశంలో ఎంపీ ఓ అరిఫుహుస్సేన్ పంచాయతీ కార్యదర్శులు అంజలి లలిత రాచర్ల హరిబాబు శివకుమార్ శ్రవణ్ కుమార్ సురేష్ లు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కండే సాగర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కండే సాగర్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం సాగర్‌కు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సాగర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు. తనను సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించి న జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి, పందుల రాజు గౌడ్, కె.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## రబి 2024,25యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

పైన, మరియు కొత్త రేషన్ కార్డ్స్ మరియు రేషన్ కార్డు లో మెంబెర్ అడిషన్ మరియు సోషల్ ఆడిట్ పై చేర్చించి తాగిన సూచనలు తెలియచేశారు. తదుపరి, రైస్ మిల్లర్లు ఖరీఫ్ 202425 లో దిగుమతి చేసుకున్న వరిధాన్యం కి 10 శాతం బ్యాంకు గ్యారంటీ త్వరితిగతిన సమర్పించాలని ఆదేశించినారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీలత , డిఎం సివిల్ సప్లై డి ఆర్ డి ఓ డి సి ఓ,, డి ఎం ఓ ఏ ఎం పాలుగోన్నారని తెలిపినారు.

## గ్రామంలోని పిల్లలు ప్రభుత్వ బడిలోనే చదవాలి

(మొదటి పేజీ తరువాయి..)

చేయించి, అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కిచెన్ షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. పాఠశాలకు మంచి భవనం ఉందని, కానీ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని పేర్కొన్నారు. గ్రామంలోని పిల్లలందరూ ఇదే పాఠశాలలో చదివేలా చూడాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన, సాంకేతికతతో కూడిన బోధనపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులు చదువులో రాణించేలా క్రమశిక్షణతో కూడిన భోధన అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కార్తిలాల్ తదితరులు పాల్గొన్నారు. 75శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరగాలి..ప్రభుత్వ వైద్యశాలల్లోనే 75 శాతం ప్రసవాలయ్యేలా చూడాలని వైద్యులు, సిబ్బందిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు తంగళ్ళపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీ.హెచ్.సీ) కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీ.హెచ్.సీ ఆవరణలో గడ్డి, నిరుపయోగ మొక్కలు పెరగడంతో వాటిని తొలగించాలని ఎం.పీ.ఓ.ను ఆదేశించారు. పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. సీసీ కెమెరాలకు మరమ్మత్తు చేయించి, వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. అనంతరం పీ.హెచ్.సీ లోని ఓ.పి. ఇతర రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ల్యాబ్, ఫార్మసీ ఆయా గదులను పరిశీలించి వైద్యులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ దవాఖానల్లో కల్పిస్తున్న సౌకర్యాలపై గర్భిణీలకు అవగాహన కల్పించాలని 75 శాతానికి పైగా ప్రసవాలు ఇక్కడే జరిగేలా చూడాలని ఆదేశించారు. ఏ.ఎన్.ఎం., ఆశా కార్యకర్తలతో నిత్యం సమావేశం ఏర్పాటు చేస్తూ ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అఫిజా బేగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణపై అవగాహన సదస్సు

జూలపల్లి,ప్రభాతవార్త:




10వ తేదీ సోమవారం రోజున జరగబోవు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని, జూలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రోజున ఎన్డి డి పై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల నుండి ఒక్కొక్కరు చొప్పున ఎన్నుకోబడిన టీచర్స్( ఎన్డి డి నోడల్ ఆఫీసర్లు ), అన్ని అంగన్వాడీ కేంద్రాల నుండి అంగన్వాడీ టీచర్స్, మండల పరిధిలోని ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, అందరికి ఎన్డి డి పై శిక్షణ ఇవ్వడం జరిగింది. 10వ తేదీన మాత్రలు తీసుకోని పిల్లలకు 17వ తేదీన మింగించడం జరుగుతుంది. నులిపురుగుల నివారణ కి మండల పరిదిలో ఉన్న మొదటి సంవత్సరం నుండి 19 సంవత్సరం లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ, ఎంపీ ఓ అనిల్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రణాళికతో ఫస్ట్ ఫ్లోర్ ఫ్లోరింగ్ రిన్నోవేషన్‌కు చర్యలు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

గోదావరిఖని, ప్రభాతవార్త.



ప్రణాళికతో గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో ఫ్లోరింగ్ రెన్నోవేషన్ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ప్రసవ విభాగం, పేయింగ్ రూమ్స్, రిసెప్షన్ కౌంటర్, హెల్ప్ డెస్క్, అవుట్ పేషెంట్ విభాగాలను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఫ్లోరింగ్ రేనోవేషన్ పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని, ఫస్ట్ ఫ్లోర్‌లో ఉన్న విభాగాలోని రోగులను, వైద్య పరికరాలను, ఆసుపత్రిలో ఇతర భవనాలకు షిఫ్ట్ చేసి ఫ్లోరింగ్ రేనోవేషన్ పనులు ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రిలో ఫ్లోరింగ్ రిన్నోవేషన్ కోసం సంబంధిత ఏజెన్సీలకు ముందు కొంత విభాగాన్ని అప్పగించాలని, అక్కడ ఫ్లోరింగ్ ముగిసిన వెంటనే మరో విభాగాన్ని అప్పగించి ప్రణాళిక ప్రకారం పనులు పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రోగులను షిఫ్ట్ చేసే చోట వారికి అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు ఉండే విధంగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు, శస్త్ర చికిత్సలు, ఔట్ పేషంట్ వివరాలు తెలుసుకున్న కలెక్టర్ మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు సింగ్, డాక్టర్ రాజు, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# హత్య కేసును చేదించిన పోలీసులు

-తమ్ముడు అక్రమ సంబంధం పెట్టుకున్నాడని హత్య పథకం

-టెక్నాలజీతో కేసును చేదించిన పోలీసులు ఐదుగురికి రిమాండ్

-వివరాలు వెల్లడించిన సీఐ ప్రకాష్ గౌడ్

చొప్పదండి ప్రభాతవార్త:



గంగాధర మండల పరిధిలోని కురిక్యాల గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ సమీపంలో గల కరీంనగర్ జగిత్యాల జాతీయ ప్రధాన రహదారిపై జనవరి 27న గుర్తుతెలియని ఒక మహిళ మృతదేహం కనిపించడంతో ఆ గ్రామ కార్యదర్శి గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు ఈ నేపథ్యంలో ఎస్సై తో పాటు చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలన చేశారు శవం పై నైలాన్ తాడుతో ఊపిరి ఆడకుండా చేసినట్లు మెడ వెనుక భాగం లో పదునైన ఆయుధంతో గాయపరిచినట్లు గుర్తించారు గుర్తుతెలియని మహిళగా గుర్తించి ఫోటోలను సోషల్ మీడియాలో ప్రముఖ మాధ్యమిక సాధనాలలో పెట్టారు ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకొని తక్కువ కాలంలోనే కేసును చేదించారు ఈ సందర్భంగా హత్య చేసిన వారి వివరాలను సీఐ ప్రకాష్ గౌడ్ ఎస్ఐ నరేందర్ తో కలిసి మీ పాత్రికేయులకు వివరాలను వివరించారు జనవరి 27న చనిపోయిన మృతురాలు తమ సోదరి మేడ మమత అని చౌదార ఉమాదేవి గుర్తించినట్లు తెలిపారు కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మార్చురీలో వారితోపాటు మృతురాలి బంధువులు మమతను గుర్తించినట్లు తెలిపారు మమతతో పాటు నాలుగు సంవత్సరాల బాబు కూడా ఉన్నాడని వారి తల్లిదండ్రులు తెలిపారు దీంతో పోలీసులు మరింత లోతుగా పరిశీలన చేశారు మృతురాలు నివసించే ప్రదేశం మంచిర్యాల్ లో నీ పలు కాలనీలలో సీసీ కెమెరాల పుట్టేజి ఆధారంగా దర్యాప్తును ముమ్మరం చేశారు మృతురాలు మంచిర్యాలలోని మూన్ లైట్ బార్ రెస్టారెంట్ సమీపంలో తన కుమారునితోకారులో ఎక్కినట్లు సీసీ ఫుటేజీ గుర్తించారు దీని ఆధారంగా పోలీసులు తమ దర్యాప్తును కొనసాగించి నిందితులను పట్టుకున్నారు ఈ మేరకు లక్షెట్టిపేట లోని సుభాష్ నగర్ కు చెందిన వేల్పుల కళ్యాణ్ మిట్టపల్లి కి చెందిన గుంపుల రఘు రామకృష్ణ పూర్ కు చెందిన కులుమల్ల నర్మదా ఎండపల్లి మండల పరిధిలోని కొత్తపేటకు చెందిన బండ వెంకటేష్ రామకృష్ణపూరుకు చెందిన కులుమల్ల రాజలింగులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు మృతురాలు మేడ మమత కులుమల్ల భాస్కర్ తో అక్రమ సంబంధం పెట్టుకొని ఇంట్లో ఖర్చులకు డబ్బులు ఇవ్వడం లేదని తన సోదరి నర్మదా రఘు తో కలిసి తండ్రి తన బావ సహకారంతో వేల్పుల కళ్యాణ్ తో హత్య చేయించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు ఐదు లక్షలు ఇస్తే మమతను హతమారుస్తానని ఒప్పందం వేల్పుల కళ్యాణ్ చేసుకున్నారు ముందస్తుగా 60000 ఇచ్చారు అటు తర్వాత మేడం మమతతో పరిచయం పెంచుకొని ఈ నెల 25న కారులో బయటకు వెళ్దామని మమత కొడుకుతో సహా బయలు దేరి వెళ్లారు మంచిరాల్లోని మూన్ లైట్ బార్ రెస్టారెంట్ సమీపంలో కారు ఎక్కించుకొని మమత మరిన్ని డబ్బులు అడగగా తాను జాప్యం చేస్తూ చీకటి పడినాక మంచిర్యాల శివారులో వెళ్లిన తర్వాత వేల్పుల కళ్యాణ్ వెనుక సీట్ లో కూర్చున్న మేడం మమత పై పదునైన ఆయుధంతో మెడపై పొడిచే నైలాన్ తాడుతో ఊపిరి ఆడకుండా చేశారు తాను హత్య చేశానని వారికి తెలపడంతో వారు వచ్చి విషయం తెలుసుకున్న తర్వాత వారి ఇంటికెళ్లి బట్టలను మార్చుకొని శవాన్ని గంగాధర మండల పరిధిలోని కురిక్యాలగ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాలువ సమీపంలో నిర్మాణ ప్రదేశంలో పడేసినట్లు తెలిపారు ప్రధాన నిందితుడు చెన్నైలో ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులందరిని అదుపులోకి తీసుకొని జడ్జి ముందు ప్రవేశపెట్టి జైలుకు తరలించారు ఈ సందర్భంగా చొప్పదండి సీఐ ప్రకాష్ గౌడ్ ఎస్ ఐ నరేందర్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కానిస్టేబుల్ జంపయ్య రామడుగు కానిస్టేబుల్ శ్రీధర్ ఐటీ సెల్ కానిస్టేబుల్ ప్రదీప్ మహేందర్ లను అభినందించారు

# బస్సును డీకొట్టిన లారీ.. తృటిలో తప్పిన పెను ప్రమాదం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:





కరీంనగర్ జిల్లా హుజురాబాద్-జమ్మికుంట రోడ్‌లో హుజురాబాద్ నుండి మిని ఆర్టీసీ బస్సు ముందు వెళ్తుంటే, వెనుకలా వచ్చిన లారీ ఓవర్ టెక్ చేయబోయి లారీ బస్సును వెనుకనుండి డీకొట్టడంతో, ఆర్టీసీ మిని బస్సు టిఎస్230002 నెంబర్ గల బస్సు రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను డీకొట్టి ఆగిపోయింది. ఈ సమయంలో బస్సులో 42మంది ప్రయాణికులు ఉన్నారు. ఒకరిద్దరికి స్వల్పగాయాలు తప్ప, ఎవరికి తీవ్ర గాయాలు కాకపోవడం, ప్రాణప్రాయం కాకవపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. ఆర్టీసీ మిని బస్సు ముందు భాగం డివైడర్‌ను డీకొట్టడంతో, బస్సు ముందు భాగం నుజ్జు నుజ్జు కావడంతో డ్రైవర్ రవీందర్ హుజురాబాద్ పోలీసులను ఆశ్రయించారు. లారీ డ్రైవర్ యండి జలీల్ నిర్లక్ష్యం వల్లనే ఆర్టీసీ బస్సు వెనుక భాగంలో లారీ డీకొట్టడంతో, బస్సు డీవైడర్‌ను తాకడం జరిగిందని ప్రత్యేక్ష సాక్షులు తెలిపారు. ఇది ఇలా ఉండగా, బస్సు డ్రైవర్‌ను బెదిరించేందుకు లారీ డ్రైవర్ ప్రయత్నించారు. ఇంతలో లారీ డ్రైవర్, లారీ అసోసియేషన్ నాయకులను పిలిపించి, ఆర్టీసీ డ్రైవర్‌ను బెదిరించేందుకు ప్రయత్నాలు కొనసాగించారు. సంఘటన స్థలానికి వచ్చిన పోలీసులు అక్కడ జరిగిన సన్నివేశాన్ని చూసి, ప్రత్యేక్ష సాక్షులు కథనం మేరకు బస్సు డ్రైవర్ రవీందర్ ఫిర్యాదుతో లారీ డ్రైవర్ జలీల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. జరిగిన సంఘటనపై హుజురాబాద్ సిఐ జి తిరుమల్‌గౌడ్ కేసు నమోదు చేసి ఆర్టివో అధికారులకు విచారణ నిమిత్తం ఆధేశించారు.

# ప్రజా కళాకారుడు జాకబ్ వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రజా కళాకారుడు జాకబ్ నాలుగవ వర్ధంతిని గురువారం గోదావరిఖని భాస్కరరావు భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కళాకారులు, కళాభిమానులు జాకబ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రజా కళా క్షేత్రంలో ప్రజా కళాకారుడు జాకబ్ లేని లోటు తీర్చలేనిదని అన్నారు. జాకబ్ స్మారకంగా నిర్మాణమవుతున్న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# నేరాలు-దారుణాలు

## ఉడయించిన బంగారు నగల వ్యాపారి

-దుకాణం ముందు బైఠాయించిన బాధితులు

-విచారణ చేపట్టిన పోలీసులు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



కోట్లకు టోకరా పెట్టి.. బులియన్ వ్యాపారి పరారైన ఉదంతం పెద్దపల్లి జిల్లాలో సంచలనం రేపింది.. ఏకంగా దుకాణాన్ని అమ్మి ఉడాయించిన వ్యాపారి తీరుతో పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖనిలో బాధితులు లబోదిబోమంటున్నారు..నమ్మకమే పెట్టుబడి.. నమ్మకంగా వ్యాపారాలు చేయడం.. ఆ నమ్మకాన్ని అడ్డం పెట్టుకొని అప్పులు చేయడం.. ఆ తర్వాత కోట్ల రూపాయలతో ఉడాయించడం ప్రస్తుత కాలంలో పరిపాటిగా మారిపోయింది. తాజాగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో గత 35ఏళ్లుగా బులియన్ మార్కెట్ ప్రముఖ బులియన్ వ్యాపారి 10కోట్ల రూపాయలతో పరారైన ఉదంతం చర్చకు దారితీసింది. 35 ఏళ్ల క్రితం మహారాష్ట్ర ప్రాంతం నుండి ఇక్కడికి బతుకుదెరువుకు వచ్చిన సదరు వ్యాపారి బులియన్ మార్కెట్ రంగంలో ప్రముఖంగా ఎదిగాడు. గోదావరిఖని పట్టణంలోని ప్రముఖ బులియన్ వ్యాపారి బంధువైన సదరు బంగారం దుకాణం కొంతకాలంగా నష్టాలను చవి చూస్తూ అప్పులకు గురైనట్లు ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలోనే సదరు వ్యాపారి తనకు సంబంధించిన దుకాణ సముదాయాలను అమ్మకానికి పెట్టినట్లుగా చెబుతున్నారు. సదరు బులియన్ వ్యాపారి ఐదు రోజుల క్రితమే పట్టణం విడిచి వెళ్లిపోయాడన్న విషయం గురువారం బయటకుపొక్కింది. దీంతో ఒక్కొక్కరుగా సదరు బులియన్ వ్యాపారికి అప్పులిచ్చిన బాధితులు, పెళ్లిళ్ల ఇతరత్రా కార్యక్రమాలకు నగలు చేసేందుకు డబ్బులు ఇచ్చిన బాధితులకు తెలియడంతో అంతా కూడా గోదావరిఖని పట్టణం లక్ష్మీ నగర్‌లోని బులియన్ మార్కెట్లోకి చేరుకోవడంతో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. మేమంటే.. మేము.. అప్పులు ఇచ్చామంటూ సుమారు ఒక 100 మంది వరకు బాధితులు సదరు బులియన్ వ్యాపారికి సంబంధించిన దుకాణం వద్దకు చేరుకోగానే హడావుడి మొదలైంది.అప్పటికే సదరు బులియన్ వ్యాపారి ఆ దుకాణాన్ని అమ్మేశాడని తెలియడంతో బాధితులు షాక్‌కు గురై ఆందోళనకు దిగారు. మోసపోయామని తెలిసి బాధితులంతా గగ్గోలు పెడుతున్నారు.

ఈ విషయం తెలుసుకున్న గోదావరిఖని పట్టణ పోలీసులు దుకాణం వద్దకు చెరుకుని వివరాలను ఆరా తీశారు.మా ఇంట్లో పెళ్లిలకు సంబంధించి నగలు చేయమని లక్షలాది రూపాయలు ఇచ్చామని కొందరు బాధితులు అక్కడే రోదించడం కనిపించింది.

రూ.10 కోట్లతో ఉడాయించిన బిలియన్ వ్యాపారి ఉదంతం ఖనితోపాటు జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది..

పాస్‌పోర్ట్ పోయినది

ORUPULA PARUSURAMULU S/o. Orupula Rayamallu, H.No. 3-46, VTC : Gangapur, Mandal : Buggaram, Dist : Jagtial (T.G) గారికి సంబందించిన నెంబర్ M1799581 గల పాస్‌పోర్ట్ జిరాక్స్ కొరకు గంగాపూర్ నుండి బుగ్గారంకు బైక్ పై వెళ్లగా ఎక్కడో పడిపోయినది. దొరికినవారు ఇవ్వగలరు. సెల్ : 90109 96725

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Shakeel Ahamed Mohamed Ismail Shak, S/o Abdul Rasool Mohamed Ismail, holder of Passport No. M8617465, residing at 7-4-275, Kashmeergadda, Karimnagar, have changed my name to M Shakeel Ahamed, S/o Mohammed Ismail. (M) Refers to Mohammed

(Ro.No.41466)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా చారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## నీటి సరఫరాకి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వెంటనే చేయాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీళ్లు గత వారం రోజులుగా రాకపోవడం వల్ల పట్టణ ప్రజలందరికీ తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, నీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సరఫరా విషయంలో పట్టణ ప్రజలను పట్టించుకునే కరవయ్యారన్నారు. ప్రత్యమ్నాయ ఏర్పాట్లలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని, ప్రతిరోజు దిన చర్యలో భాగమైన నీళ్లు అందకపోవడంతో ఇంటి అవసరాలు తీర్చుకోవడం ఇబ్బందికరంగా మారిందన్నారు. గత వారం రోజులుగా మిషన్ భగీరథ పైప్ లైన్లు మరమ్మత్తుల కారణంగా మున్సిపల్ నుండి రెండే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారని, కానీ ఈ రెండు ట్యాంకర్ల ద్వారానే ప్రజలకు అవసరమయ్యే నీటి ఎద్దడిని తీర్చడం ఇబ్బంది కరంగా ఉందన్నారు. పట్టణంలోని జనాభాని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చడానికి కోరుట్ల పూలు వాగులోని పంపు హౌస్ ద్వారా మిషన్ భగీరథ పైపు లైన్లకి లింకు కలిపి నీటి సరఫరా చేయడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుతున్నామన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలో పారిశుద్ధ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు కోరుట్ల మున్సిపాలిటీలో ఉచిత మెగా వైద్య శిబిరంను గవర్నమెంట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క కార్మికుడు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి ఈ హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి కోరారు. పట్టణ పారిశుద్ధంలో పారిశుద్ధ కార్మికులు చేసే సేవలు మరువరానివని, వీరు పారిశుధ్య విధులు నిర్వహిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారన్నారు. హెల్త్ క్యాప్ నిర్వహణకు కృషి చేసిన డిఎంహెచ్ఒ, వైద్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ,ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్,మున్సిపల్ సిబ్బంది, గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు .

## కరపత్రాల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:



నేడు గోదావరిఖని మార్కండేయకాలనీలోని రాజ్యలక్ష్మి గార్డెన్స్‌లో జరిగే ఎఐఎఫ్‌టియు రాష్ట్ర జనరల్ కౌన్సెల్ సమావేశంను విజయవంతం చేయాలని సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 1, జిడికె 2వ ఇంక్లయిన్ గనులు, సిఎస్‌పి విభాగంలో కౌన్సెల్ సమావేశంకు సంబంధించి గురువారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కౌన్సెల్ సమావేశాలను జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.రాయమల్లు, జి.రాములు, ఎం.రామస్వామి, బి.యాకన్న, అరుణోదయ సంస్కృతి రాష్ట్ర నాయకులు పల్లె లింగయ్య, జనగాం చిన్నయ్య, సిహెచ్.యాకుబ్, పద్మ తదితరులున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

కోరుట్ల, ప్రభాతవార్త :



రాష్ట్రంలో బీసీ కులగణన విజయవంతమైన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు భారత జోడో యాత్ర సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కుల గణన చేస్తామని హామీఇచ్చారన్నారు. రాష్ట్రామ్ లో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ రాగానే, కులగనన సర్వే చేసి, విజయవంతగా కులగణన పూర్తిచేసి ఆమోదించిన రాష్ట్ర ప్రభుత్వానికి, హామీ నెరవేర్చిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఇతర మంత్రులకు, రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్ లకు కృతజ్ఞతలు చెప్పి వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన ద్వారా ఓబీసీ లు అందరికీ రిజర్వేషన్లు పెరిగి సామాజిక, విద్య,ఉపాధి, రాజకీయ అవసరాలు మెరుగుపడతాయని అన్నారు. ఇది దేశంలోనే చారిత్రాతకమైన నిర్ణయం అని, దేశం మొత్తము తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల మండల బీసీ సెల్ అధ్యక్షుడు ముక్కెర లింబాద్రి,మల్లాపూర్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు సురేష్, జిల్లా కిషన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఎంభేరి నాఘభూషణం, సింగల్ విండో చైర్మన్ ఎలిశెట్టి భూమా రెడ్డి, మోర్తాడ్ లక్ష్మి నారాయణ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేష్, మేకల నర్సయ్య, ఎంభేరి సత్యనారాయణ,నేమురి భూమయ్య, చిట్యాల లక్ష్మి నారాయణ, తెడ్డు విజయ్, శ్రీరాముల అమరేందర్ బొట్టు నరేష్,నామాబాత్ రాకేష్,రిజ్వాన్, రియాజ్,సరికేల్ల నరేష్,మంతెన గంగ నరసయ్య, జనిల్, జక్కుల రాజాం,గుగ్గిళ్ల సురేష్ కల్లూరి దేవయ్య,సంఘాని శంకర్, కుమ్మరి శంకర్, ,పసుల కృష్ణ ప్రసాద్, సరికెళ్ళ మల్లారెడ్డి, విట్టల రవీందర్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## సలీం ఫారూకీ కి ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త:



మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం జన్మదిన సందర్భంగా గత 18 సంవత్సరాల నుండి వివిధ రంగాల లో నైపుణ్యతతో పాటు సామాజిక సేవ కార్యక్రమాల లో పాలుపంచుకుంటూ పేరుగాంచిన ఉపాధ్యాయులు, పాత్రికేయులు మత గురువులతో పాటు విద్యార్థులకు క్విజ్ నిర్వర్తించి అవార్డులు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతాలలో నిర్వర్తిస్తూ గ్రహీత పొందిన వారికి పిలిపించి సత్కారం చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు మొహమ్మద్ సలీం ఫారుకి, క్రిసెంట్ విద్యార్థి, పదవి విరమణ పొందిన కరీముద్దీన్ లను క్రీసెంట్ ఉపాధ్యాయ బృందం గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, అబ్దుల్ ముసవ్విర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## పోగొట్టుకున్న బ్యాగు అప్పగింత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:




కోరుట్ల పట్టణంలో గురువారం ఉదయం అందాద 10 గంటల సమయంలో కోరుట్ల పట్టణానికి చెందిన చింత చంద్రశేఖర్ అతను తన ఇంటిలో నుండి ఒక బ్యాగులో అందాద ఒక తులం బంగారం, ఇతర వస్తువులతో బైక్ పై వెళ్తుండగా అట్టి బ్యాగ్ మార్గమధ్యలో పడిపోయింది. బ్యాగు పడిపోయిన విషయాన్ని వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, బ్లూకోల్ట్ సిబ్బంది లి. సంజీవ్, రీ. శ్రీనులు స్పందించి ఆ ప్రాంతాల్లో ఉన్న దిది కెమెరా లు పరిశీలించిగా మున్సిపల్ కార్పొరేషన్ కోరుట్ల లో పని చేసే వాటర్ లైన్మెన్లు అయినా ఎండి సలీం, శనిగారపు సురేష్ లకు అటు గా వెళ్తుండగా వారికి అట్టి బ్యాగు దొరకగా వారు అక్కడ ఉన్న లతీఫ్ హోటల్లో ఇచ్చినారని తెలుసుకొని బ్లూకోల్ట్ సిబ్బంది అట్టి బ్యాగును పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చినారు. కోరుట్ల ఎస్ఐ ళీ. శ్రీకాంత్ అట్టి బ్యాగ్ ను, సుమారు 1 లక్ష విలువ గల బంగారంను పోగొట్టుకున్న వ్యక్తికి అప్పగించినారు. బ్యాగ్ ను అప్పగించిన మున్సిపల్ కార్పొరేషన్ కోరుట్ల లో పని చేసే వాటర్ లైన్మెన్లు అయినా ఎండి సలీం ,శనిగారపు సురేష్ లను, బ్లూకోల్ట్ సిబ్బంది అయినా లి. సంజీవ్, రీ. శ్రీనులను కోరుట్ల ఎస్ఐ శ్రీకాంత్ అభినందించారు.

## నెహ్రూ జూలాజికల్ పార్కు వెళ్లిన విద్యార్థులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కోరుట్ల నుండి విద్యార్థినీ విద్యార్థులు నెహ్రూ జూలాజికల్ పార్క్ హైదరాబాద్ వెళ్లారు. జంతు ప్రదర్శనశాలలో ఎకో క్లబ్ ఆద్వర్యంలో క్లీన్నెస్ డ్రైవ్ నిర్వహించారు. ఏనుగుల సఫారీ నందు ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించారు. జూ క్యూరేటర్, అధికారులు, ఎకో క్లబ్ భాధ్యులు చావ్లలక్ష్మీనారాయణ, నాగరాజు, గంగామోహన్, సంతోష్ పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్ రావు తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత.

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో నుండి కరీంనగర్ కు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీసులు తెల్లవారుజామున పట్టుకున్నట్లు గురువారం తెలిపారు. మండలంలోని మానేరు వాగులో నుండి అక్రమంగా ఇసుకను కరీంనగర్ వైపుగా వెళ్తుండగా మానకొండూరులో మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. పట్టుబడ్డ ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ తరలించినట్లు తెలిపారు. మండలంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల పై గతంలో కూడా కేసు నమోదైనప్పటికీ ట్రాక్టర్ యజమానులకు కేసులకు భయపడకుండా యధావిధిగా అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ల లో తరలిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా యజమానులపై అధికారులు కఠినంగా శిక్షిస్తేనే అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయవచ్చని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# సభ్యత్వ నమోదు తెలంగాణ ముందంజ

**-జగిత్యాల జిల్లాను సైతం ముందు వరుసలో నిలబెట్టాలి**

**-మహిళా కాంగ్రెస్ కరీంనగర్, జగిత్యాల జిల్లా ఇంచార్జి సుగుణ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సభ్యత్వ నమోదులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో నిలిచిందని, అదే స్ఫూర్తితో జగిత్యాల జిల్లాను రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలపాలని కరీంనగర్, జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ ఇంచార్జీ సుగుణ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జిల్లా మహిళా కాంగ్రెస్ జగిత్యాల విభాగం సభ్యత్వ నమోదు సమావేశం నిర్వహించారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్కా లంబా, రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు ఆదేశాల మేరకు గురువారం సమావేశం నిర్వహించగా, కరీంనగర్, జగిత్యాల జిల్లా ఇంచార్జి సుగుణ హాజరయ్యారన్నారు. గత సెప్టెంబర్ 15 నుండి మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం రోజు నుండి సభ్యత్వం నమోదు ప్రక్రియ ప్రారంభం అయిందన్నారు. సభ్యత్వం నమోదు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. మహిళ కాంగ్రెస్ లో జిల్లా విభాగంలో బాధ్యతలు నిర్వహిస్తున్న వారందరు సభ్యత్వం నమోదు చేయించాలని కోరారు. అనంతరం ఇంచార్జి సుగుణ గారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాకు రావడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం చెయ్యడానికి సెప్టెంబర్ 15 న మొదలైన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి మహిళా నాయకురాలు విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. సభ్యత్వం నమోదు ప్రక్రియలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని, జగిత్యాల జిల్లాను సైతం రాష్ట్రం లో ముందు నిలిపేలా ప్రతి ఒక్కరు తమ వంతు తోడ్పాటును అందించాలన్నారు. ఇప్పటివరకు సభ్యత్వం నమోదు చేయని మహిళా కాంగ్రెస్ సభ్యులు సభ్యత్వ నమోదు ప్రక్రియను మొదలు పెట్టాలని సూచించారు. రానున్న రోజుల్లో వచ్చే ఎన్నికలలో అవకాశం వస్తే ప్రతి మహిళా పోరాడాలని, విజయం సాధించాలని సూచించారు. మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి గారికి సహకరిస్తు,సభ్యత్వ నమోదును పెంచాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి గడప గడపకు తీసుకెళ్లి అర్థం అయ్యేలా వివరించాలని కోరారు. ఈ సమావేశంలో పిప్పరి అనిత , నాగలక్ష్మి , సోగ్రాబి , బింగి సుమ , మమత , విజయలక్ష్మి , కరుణశ్రీ , మంజుల , మ్యాదరి లక్ష్మి , లత , పద్మ , జయశ్రీ , రూప , హరిత రూబిన వివిధ హోదాలో ఉన్న మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## రైతు భరోసా నిధులు సర్పంచులకు పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



రైతు భరోసా నిధుల విడుదలపై రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేయడం పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు గురువారం రోజున జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గం పలువురు తాజా మాజీ సర్పంచులు ఎమ్మెల్సీ కవితను తన నివాసం హైదరాబాద్ లో కలిశారు ఈ సందర్భంగా గ్రామాల్లో రైతాంగం పడుతున్న కష్టాలపై పెండింగ్ బిల్లులు విడుదల కాక పడుతున్న ఇబ్బందుల గురించి కవిత దృష్టికి తీసుకొచ్చారు ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రైతు భరోసా విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేనట్లు కనిపిస్తుందని ధ్వజమెత్తారు కెసిఆర్ రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం దశలవారీగా నామమాత్రపు నిధులను మాత్రమే విడుదల చేస్తూ రైతులను ఇబ్బందులపాలు చేస్తుందని విమర్శించారు రైతులు పంట వేసి చాలా కాలం అవుతున్నప్పటికీ ఇంకా పూర్తిస్థాయి నిధులు విడుదల చేయకపోవడం పై ప్రశ్నించారు ఇది రైతులకు ద్రోహం చేయడమేనని స్పష్టం చేశారు రైతులను మోసం చేయాలని ప్రయత్నం చేస్తే తాము రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు ఇక సర్పంచులకు పెండింగ్ బిల్లులపై స్పందిస్తూ సర్పంచుల పదవీకాలం పూర్తయి ఏడాది అయినా ఇంకా నిధులు విడుదల చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతను తెలియజేస్తున్నదని మండిపడ్డారు ప్రజలకు సేవ చేసిన గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం తక్షణమే సర్పంచులకు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు

## జిల్లా స్థాయికి ఎంపికైన కళాశాల విద్యార్థులు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



భేటీ బచావో.భేటీ పడావో..కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి అండర్18 క్రీడ పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ మరియు అథ్లెటిక్ పోటీలను నిర్వహించగా ఈ పోటీల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడిమ్యాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చూపించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వీరిలో కబడ్డిలో జి.రిషిక సిఈసి గ్రూపు, నిఖిత హెచ్ఈసీ గ్రూప్, తేజస్విని బైపీసీ గ్రూప్ అదేవిధంగా ఖోఖో లో నందిని ఎంపిసి, అథ్లెటిక్ లో షాట్ పుట్ లో రిషిక రెండవ స్థానంలో నిలిచారు. జిల్లా స్థాయికి ఎంపిక కాబడిన విద్యార్థులను ప్రిన్సిపాల్ కె.వేణు అభినందించి, రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో మా కాలేజికి మంచి గుర్తింపు ఉంది అని తెలిపారు. ఇన్చార్జి పిడి, అధ్యాపకులు బండ్ల భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులను రాష్ట్ర స్థాయికి పంపే విధంగా అన్ని క్రీడలలో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపిక అయిన విద్యార్థులను

## ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను డిప్యూటీ డిఎంహెచ్ ఆకస్మిక తనిఖీ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోతెవాడ లో గల ప్రైమరీ హెల్త్ సెంటర్ ను జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ శ్రీనివాస్ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ఉన్న మందుల యొక్క వివరాలు రికార్డులను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వైద్య సిబ్బందికి ఆయన సూచించారు

## 2లక్షల 50వేలరూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ 17వవార్డు కి చెందిన గుండారపు రాజశేఖర్ గుండె సంబంధిత వ్యాధితో భాదపడుతుండగా స్థానిక యువ నాయకులు ప్రభాత్ సింగ్ ఠాగూర్ రాజశేఖర్ ఆరోగ్య పరిస్థితి ని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా నిమ్స్ హాస్పిటల్ లో గుండె శస్త్ర చికిత్స నిమిత్తం 2 లక్షల50 వేల రూపాయల ఎల్ ఓ సి ని రాజశేఖర్ కుటుంబ సభ్యులకు హైదరాబాద్ లో ఈరోజు అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ 2లక్షల 50వేల ఎల్ ఓ సి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కి రాజశేఖర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.






## అంబేద్కర్ సంఘం విగ్రహ కమిటీ ఎన్నిక

సారంగాపూర్ ప్రభాత వార్త :



మండలంలోని బట్టపల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం సభ్యులను గురువారం ఎన్నుకున్నారు అధ్యక్షులుగా పూడూరి శోభన్ ప్రధాన కార్యదర్శిగా అర్రే ప్రేమానందం లను ఎన్నుకున్నారు. కోశాధికారిగా తిరుపెల్లి మధుకర్, అర్రే దేనియల్ పాల్, ఉపాధ్యక్షులుగా దాసరి ప్రసాద్ తిరుపెల్లి రాజయ్య చుంచు రాజు, సంయుక్త కార్యదర్శిగా తిరుపల్లి వెంకటేష్ ఎట్టెం శేఖర్ పూడూరి అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా దాసరి అనిల్ బెత్తేపు అశోక్ తిరుపల్లి మల్లయ్య బొల్లెద్ల దాసు బెత్తపు అభినయ్ లను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం విగ్రహం ఏర్పాటు కొరకు పంచాయతీ కార్యదర్శి వినేది పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ముత్తయ్య లచ్చయ్య మల్లేష్. తదితరులు పాల్గొన్నారు.

## బీర్పూర్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్సీ రమణకు ఆహ్వానం

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని అతి పెద్ద పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలు 7 వ తేదీ నుండి ప్రారంభం కాబోతున్న సందర్భంగా బీర్పూర్ మండలంలోని బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్సీ కవితకు, ఎమ్మెల్సీ రమణకు అందజేసి బీర్పూర్ లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధిలో ఎమ్మెల్సీ కవిత ముఖ్య పాత్ర వహించారని గుడి మండపం నిర్మాణం కు నిధులను విడుదల చేయడంలో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నేరెళ్ల సుమన్, మాజి జెడ్.పి.టీ సీ సభ్యులు కొలుముల రమణ, మెరుగు రాజేశం, మాజీ సర్పంచ్ శిలం లింగన్న, సారంగాపూర్ సింగిల్ విండో చైర్మన్ సంగి సత్యం మరియు తదితరులు పాల్గొన్నారు.

## తారకరామ నగర్‌లో బాలామృతం ఎగ్స్ పంపిణీ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల పరిధిలోని తారకరామ నగర్ సమీపంలో గల ఇటుక బట్టిలలో పనిచేసే వారి గృహాలను జగిత్యాల ప్రాజెక్టు సీడీపీఓ మమత గురువారం సందర్శించారు బట్టీల దగ్గర తాత్కాలికంగా నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్న లబ్ధిదారులైన ఏడవ నెల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు బాలామృతం ఎగ్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లావణ్య అంగన్వాడీ టీచర్ రజిత తల్లులు పిల్లలు పాల్గొన్నారు



# బదిలీపై వెళ్లిన వైద్య ఉద్యోగులకు సన్మానం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఇబ్రహీంపట్నం ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే పదోన్నతిపై బదిలీపై వెళ్లిన సిబ్బందికి గురువారం వీడ్కోలు సమావేశ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ వృత్తిపరంగా అంకితభావంతో పనిచేసినప్పుడే మనకు మంచి గుర్తింపు లభిస్తుందని, ఈ శాఖలో మనకు ఉద్యోగం దొరకడం ఒక వరంగా భావించి ఉద్యోగ బాధ్యతలతో పాటు సేవ దృక్పథంతో కూడా పనిచేసే అవకాశాన్ని మనకు లభించడం మన అదృష్టమని, కష్టపడి పని చేసినప్పుడే మనకు ఎక్కడైనా మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. డాక్టర్ ఎన్ శ్రీనివాస్ జిల్లా ఉపవైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇబ్రహీంపట్నంలో జిల్లాలో మంచి గుర్తింపు ఉందని. అన్ని జాతీయ కార్యక్రమాల్లో ప్రగతిని సాధించిన పిహెచ్సిగా ఇబ్రహీంపట్నం, వేముల కుర్తి ఎన్ క్యూ ఏ ఎస్ సర్టిఫికెట్ సాధించడంలో సిబ్బంది పాత్ర గురించి ప్రశంసించారు. అలాగే క్షయ నివారణ కార్యక్రమంలో కూడా ఈ పి హెచ్ సి మంచి ప్రగతి సాధించిందని జాతీయ కార్యక్రమాల అమలులో భవిష్యత్తులో ఇదేవిధంగా ప్రగతిని సాధించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందాలని అన్నారు. బదిలీపై వెళ్లిన చిలివేరి ఉదయ్ ప్రసాద్ సీనియర్ ఫార్మసిస్ట్, విజయ రాణి సీనియర్ అసిస్టెంట్, ఉష సూపర్వైజర్ , లలిత ఏ ఎన్ ఎం పదోన్నతి పై వెళ్లిన సత్యనారాయణ అసిస్టెంట్ మలేరియా అధికారి, తుంగూరి వెంకటేశం , ఎం ఎస్ డబ్ల్యూ సూపర్వైజర్ మహేశ్వరి డాక్టర్ ప్రమోద్ కుమార్ , డాక్టర్ ఎన్ శ్రీనివాస్ సన్మానించారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ హరీష్ కుమార్, యన్ హెచ్ ఎం డి పి ఓ రవీందర్, సి హెచ్ ఓ రామ్మోహన్, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీధర్, సి హెచ్ ఓ విజయభాస్కర్, నర్సింగ్ ఆఫీసర్ రాజేందర్, పి హెచ్ ఎన్ హేమలత , సీనియర్ అసిస్టెంట్ కుతుబుద్దీన్, సూపర్వైజర్ శ్రీనివాస్ ఎం ఎల్ హెచ్ పి లు, ఏ ఎన్ ఎమ్ లు, ఆశాలు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ, మండలాధ్యక్షులను సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త :



బీసీ సంక్షేమ సంఘము జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన బీజేపీ పార్టీ కోరుట్ల నియోజకవర్గం మండల మరియు పట్టణ ల అధ్యక్షులను బీసీ సంక్షేమ సంఘము జిల్లా కన్వీనర్ నల్ల వెంకటేశ్వర్లు మరియు రాష్ట్ర కార్యదర్శి బొమ్మెలా శంకర్ ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం సన్మానించారు మెట్టుపల్లి పట్టణ బొడ్ల రమేష్, మెట్టుపల్లి మండల అధ్యక్షులు రాజపాల్ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి మరియు కోరుట్ల మండల అధ్యక్షులు పంచారి విజయ్ లను ఘనంగా సన్మానం చేయడమైనది ఇట్టి కార్యక్రమం లో బొమ్మిల శంకర్, నల్ల వెంకటేశ్వర్, నర్సింగరావు,ఆకుల శ్రీనివాస్, సత్యనారాయణ, నాగరాజు, దేవేందర్, చిన్నోజీ, శంకర్ మరియు సురేష్ తదితరులు పాల్గొన్నారు

## కుల గణన అగ్రవర్ణాల కోసమే

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన బీసీల మనోభావాలను దెబ్బతీసి,తక్కువ జనాభా ఉన్న అగ్రవర్ణాలకు, ఎక్కువ జనాభా చూపడ్డ విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ వై నియోజకవర్గ నాయకుడు ఒజ్జెల శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన సకల జన సర్వేలో బీసీలు రాష్ట్ర జనాభాలో 50 శాతం ఉంటే, గడిచిన 10 సంవత్సరాలలో బీసీల జనాభా శాతం కేవలం రెండు లక్షలే పెంచిచూపడం కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల గారడీతో బీసీలను మోసం చేశారన్నారు. ఇప్పటికైనా సర్వే లెక్కలు ఉన్నది ఉన్నట్లు ప్రకటించాలని రానున్న స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేసారు.

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

స్యుల్తానాబాద్ ప్రభాతవార్త:

మండలంలోని మియాపూర్ గ్రామానికి చెందిన యువకుడు వ్యాపారి కేశ సంతోష్ ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యువకుడు మియాపూర్లో చిన్న కిరాణా కొట్టు పెట్టుకొని జీవనం సాగిస్తాడు. మృతునికి ఇద్దరు కుమారులు కాగా , గురువారం సాయంత్రం పిల్లలు ఇద్దరు స్కూల్ బస్సు లో గ్రామానికి రావడంతో వారిని ఇంటికి తీసుకెళ్లిన అనంతరం కొద్దిసేపటికి ఉరి వేసుకున్నాడ ని కుటుంబ సభ్యులు ఆరోపించారు. సంఘటన స్థలానికి ఎస్ఐ శ్రావణ్ కుమార్ చేరుకొని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## బిజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడికి సన్మానం

మెట్‌పల్లి ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా రెండవసారి నియమితులైన ఏలేటి నరేందర్ రెడ్డి ని భారతీయ జనతా పార్టీ మెట్పల్లి మండల శాఖ పక్షాన గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఏబీవీపీ నుండి పనిచేస్తూ భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి గత ఎన్నికలలో తనదైన శైలిలో ఎంపీ అరవింద్ గారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నరేందర్ రెడ్డి ని రెండోసారి స్టేట్ కౌన్సిల్ నెంబర్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తిని శంకర్ గౌడ్, ఇల్లెందుల శ్రీనివాస్, మారు జనార్దన్ రెడ్డి, గాజంగి జయకృష్ణ ,ఆకుల శ్రీనివాస్ ,పులి సంజీవ్, మేడిచెలిమెల రవీందర్, చింతకుంట దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి హోమం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో గణపతి హోమం గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ శివ పంచాయతన మార్కండేయ పూజ, రుద్రాభిషేకం, శ్రీ రాజరాజేశ్వరి దేవి, శ్రీ సాయిబాబా, శ్రీ అభయ ఆంజనేయ నవగ్రహ అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. 20వ వార్షికోత్సవ మహోత్సవంలో భాగంగా పండితుల మంత్రోత్సవాలతో గౌరీ పూజ నవగ్రహ అభిషేక తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం ఆలయంలో స్వామివారి వార్షికోత్సవ వేడుకలు జరగనున్నాయి. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో వార్షికోత్సవ వేడుకలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవుతున్నారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

# మెట్‌పల్లి వార్త

## మహిళకు రక్తదానం చేసిన యువకుడు

కథలాపూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 6:



కోరుట్ల న్యూ లైఫ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మహిళలకు సిరికొండ యువకుడు గురువారం రక్తదానం చేశారు కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన అరుణ అనే మహిళకు ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరం పడడంతో గ్రామానికి చెందిన తోపారపు నరసయ్య ౨ పాజిటివ్ రక్తాన్ని అందించారు అవసర నిమిత్తం రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన యువకున్ని మాజీ ఎంపీపీ నాంపల్లి లింబాద్రి అభినందించారు

## యూరియా కొరతను తీర్చాలంటూ వినతి పత్రం అందించిన రైతులు

కథలాపూర్ ప్రభాతవార్త :



తండ్రీయాల గ్రామం లో యూరియా కొరతను తీర్చాలంటూ గురువారం ఏఈఓ కు మాజీ వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్ రావు. రైతులు వినతి పత్రం అందించారు యూరియా కొరత ఉండడం తో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యూరియా ను సకాలంలో రైతులకు అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## జాతీయ విపత్తు నిర్వహణపై అవగాహన సదస్సు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం జాతీయ విపత్తు ప్రతి స్పందన దళం ఆధ్వర్యంలో జాతీయ విపత్తు నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విపత్తు వల్ల వచ్చే ప్రమాదాలను ఎదుర్కోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్, మండల విద్యాధికారి మధు, ఎస్సై అనిల్, ముఖేష్ కుమార్, టెన్త్ బెటాలియన్ కమాండర్స్, ఎన్టీఆర్ఎఫ్ బృందం, రెవెన్యూ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, ప్రభుత్వ కళాశాల మరియు జడ్పీహెచ్ఎస్ టెన్త్ క్లాస్ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రసాయి కబడ్డీ క్రీడలకు మండల వాసి ఎంపిక

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం శాంతినగర్ గ్రామానికి చెందిన కమటం కార్తీక్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక అయ్యారని జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారు తెలియజేశారు పిబ్రవరి 4నుండి 7వ తేదీ వరకు ఆదిలాబాద్ లో జరిగే సీనియర్ 71వ రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రిడల్లో సిరిసిల్ల జట్టు తరుపున పాల్గొనడం జరుగుతుందాని అన్నారు క్రీడాకారున్ని గ్రామ మండల ప్రజలు వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్ కుమార్ అభినందించారు

## మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండలంలోని గర్జనపల్లి గ్రామానికి చెందిన అజ్మీర పందరి కుమారుడు గత వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించగా గురువారం రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య వీర్నపల్లి మండల అధ్యక్షుడు గుజ్జుల రాజి రెడ్డి వీర్నపల్లి బిఆర్ఎస్ నాయకులు మీసం రాజం,గ్రామ శాఖ అధ్యక్షులు రాజు, దేవయ్య, దర్శింగు, సీనియర్ నాయకులు రంజిత్ కుమార్. సుధీర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎలగందుల చిరంజీవి. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరి ఫైయర్ ను గ్రామస్తులు ఆరుకుటి మల్లేశం యాదవ్ గురువారం అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు స్వచ్ఛమైన త్రాగు నీరును తీసుకోవాలనే ఉద్దేశంతో 20000 వేల రూపాయలు ఖర్చుచేసి వాటర్ ప్యూరిఫైయర్ ను పాఠశాలకు విరాళం అందివ్వడం జరిగిందని మల్లేశం యాదవ్ పేర్కొన్నారు.అనంతరం పాఠశాలకు వాటర్ ప్యూరి ఫైయర్ ను అందజేసిన మల్లేశంను స్థానిక నాయకులు,గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ ఆరెపల్లి బాలు,మాజీ సర్పంచ్ అరుకుటి మహేష్ యాదవ్,నల్లగొండ ప్రవీణ్ గౌడ్,గౌరవేణి చందు,గడ్డం అజయ్ గౌడ్,పబ్బ ఎల్లయ్య గౌడ్,మైలరం రఘు,పాఠశాల ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు యువకుని ఎంపిక

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



మండలంలోని గాలిపల్లి గ్రామానికి చెందిన రాగిరి హర్షవర్ధన్ సీనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ఈతరం యువజన సంఘం అధ్యక్షుడు నరేష్ పేర్కొన్నారు . ఇటీవల జిల్లా స్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడని తెలిపారు . మార్చి 4 నుండి 07 వరకు ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలలో హర్షవర్ధన్ పాల్గొంటారని పేర్కొన్నారు . యువకున్ని గాలిపల్లి ఈతరం యూత్ అధ్యక్షులు జి. నరేష్ , కార్యదర్శి సాయిగణేష్ ,వ్యవస్థాపక అధ్యక్షులు ఎండ్ర నారాయణ , ఉపాధ్యక్షులు గౌడ సంతోష్,బట్టు విజయ్ సంఘ సభ్యులు, సీనియర్ క్రీడా కారులు మరియు గ్రామస్తులు హర్షవర్ధన్ ను అభినందించారు .

## ఘనంగా ప్రపంచ చిత్తడి నేలల సంరక్షణ దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రపంచ చిత్తడి నేలల సంరక్షణ దినోత్సవం గురువారము గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిత్తడి నేల సంరక్షణ ద్వారా పర్యావరణ సంరక్షణను మరియు సమతుల్యతను కాపాడవచ్చని అన్నారు. బయోడైవర్సిటీని అభివృద్ధి చేయుటలో తోడ్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనము పై పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రధమ, ద్వితీయ బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపకులు సుచరణ్. వాణి, బిక్షమయ్య, ఆంజనేయులు, ధర్మపురి, శ్రావణ్ కుమార్, ఆది విష్ణు, మనోహర్, శ్రీనివాస్ కృష్ణ ప్రసాద్ తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేత బొల్లి రామ్మోహన్ ఔదార్యం

తక్షణసాయంగా మృతి చెందిన పార్టీ కార్యకర్తకు పదివేల రూపాయలు అందజేత

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:




తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మకాలనికి చెందిన బీఆర్ఎస్ నేత చిలుక రఘు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని బిఆర్ఎస్ నేత బొల్లి రామ్మోహన్ పరామర్శించి తక్షణసాయంగా పదివేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా రఘు కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి,పార్టీ పరంగా కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని పేర్కొన్నారు.అలాగే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రఘు కుటుంబాన్ని పరామర్శించి,కుటుంబానికి అండగా ఉంటారని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.రఘు కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజన్న,సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చక్రపాణి,మాజి జడ్పీటీసీ కోడి అంతయ్య,పడిగేల రాజు,సారంపల్లి మాజి సర్పంచ్ రమేష్,బొడ్డు శ్రీధర్,జగన్,శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇదెక్కడి అన్యాయం

### - బిల్ కలెక్టర్ అవతారం ఎత్తిన స్వీపర్

గంభీరావుపేట. ప్రభాతవార్త:



ఇదెక్కడి అన్యాయం గంభీరావుపేట మేజర్ గ్రామపం చాయతీ కార్యాలయంలో తోటి కార్మికుడిగా పని చేయాల్సిన స్వీపర్ మద్దెల రాజు ఏకంగా బిల్ కలెక్టర్ అవతారం ఎత్తాడు. అతనికొక న్యాయం మాకు ఒక న్యాయమా అని తోటి కార్మికులు బాటంగా ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ కార్యాలయంలో స్వీపర్ గా పనిచేస్తున్న మద్దెల భూదవ్వ అనారోగ్య కారణాలతో కొద్ది రోజులు సెలవు పెట్టగా, ఆమె స్థానంలో కొడుకు రాజు పనిచేస్తున్నారు. స్వీపర్ గా విధులు నిర్వర్తించవలసిన రాజుకు ఏకంగా కార్యాలయంలో ఓ కుర్చీ వేసి బిల్ కలెక్టర్ పనులు చేయడం పట్ల తోటి కార్మికులు జీర్ణించుకోలేకపోతున్నారు. పంచాయతీ కార్యదర్శి అండదండలతోనే జరుగుతుందని ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. ఇదేమిటని కార్మికులు ప్రశ్నిస్తే నా ఇష్టం అన్నట్లుగా కార్యదర్శి వ్యవహరిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. ఎవరి విధులు వారు నిర్వర్తించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

# సిరిసిల్ల వార్త



## జల్సాల కోసం దొంగతనాలకు పాల్పడ్డ దొంగ అరెస్ట్

వివరాలను వెల్లడిరచిన గోదావరిఖని ఎసిపి మడత రమేష్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



జల్సాల కోసం దొంగతనాలకు పాల్పడ్డ దొంగను గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోదావరిఖని ఎసిపి మడత రమేష్ అరెస్ట్ వివరాలను వెల్లడిరచారు. పలు దొంగతనాల కేసుల్లో స్థానిక రమేష్ నగర్‌కు చెందిన ఐత వెంకటేష్ అనే దొంగను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి సంట్రో రెడ్ కలర్ కారు, రెండు మ్కొబెల్ ఫోన్స్, 20వేల రూపాయల నగదు, 130 గ్రాముల వెండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వెంకటేష్ గత కొంతకాలంగా గోదావరిఖనిలోని తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్‌గా పెట్టుకొని మధ్యాహ్న సమయంలో తాళం వేసిన ఇండ్ల పరిసర ప్రాంతాలలో రెక్కి నిర్వహించి, రాత్రి సమయాల్లో ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి దొంగతనాలు చేయడం వృత్తిగా పెట్టుకున్నాడని తెలిపారు. దొంగిలించిన సొమ్మును సరదాల కోసం విచ్చలవిడిగా ఖర్చు పెడుతూ హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ ప్రాంతాల్లో తిరుగుతూ డబ్బులను విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ ఉంటాడని తెలిపారు. ఈ మధ్యకాలంలో దొంగతనాలు ఎక్కువ జరుగుతున్న నేపథ్యంలో మూడు క్రైమ్ టీమ్లను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించే దొంగతనాలకు పాల్పడ్డ ఐత వెంకటేష్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. గత వారం రోజుల క్రితం మార్కండేయ కాలనీకి చెందిన రమేష్ అను వ్యక్తి తన బంధువులు చనిపోతే కుటుంబ సభ్యులతో ఇంటికి తాళం వేసి వెళ్లడంతో ఆ ఇంటి తాళం పగలగొట్టి అదే రాత్రి దొంగతనం చేసి 3 లక్షల 42 వేల రూపాయలు దొంగిలించాడని, ఆ డబ్బులతో హైదరాబాద్‌లో కారుకొని కారును రిపేరు చేయించుకొని జల్సాలు చేస్తున్నాడని, రెండు మ్కొబెల్స్ కూడా కొన్నాడని, తన స్నేహితునికి అప్పుగా 20వేల రూపాయలు కూడా ఇచ్చాడని, కారును, రెండు మ్కొబెల్స్‌ను తన స్నేహితునికి అప్పుగా ఇచ్చిన 20 వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గత 15 రోజుల క్రితం అశోక్ నగర్ చెందిన పులిపాక స్వరూప ఇంట్లో దొంగతనం చేసి ఒక గ్యాస్ సిలిండర్, డబ్బులు దొంగిలించి జలసాలకు ఉపయోగించాడని,, ఇదే విధంగా గత ఏడు నెలల క్రితం మార్కండేయ కాలనీకి చెందిన తాళం వేసిన ఒక ఇంట్లో దొంగతనం చేసి బంగారు వెండి వస్తువులు దొంగిలించాడని, గత సుమారు 11 నెలల క్రితం ప్రశాంతినగర్‌కు చెందిన ఒక తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం చేసి నాలుగున్నర తులాల బంగారం, 16 తులాల వెండి వస్తువులను దొంగతనం చేసి వాటిని అమ్ముకొని, వచ్చిన డబ్బులను జల్సాలకు వాడుకున్నాడని, ఇతన్ని టెక్నాలజీ సహాయంతో పట్టుకొని తాను దొంగిలించిన వస్తువులను కొంతవరకు రికవరీ చేయడం జరిగిందని, దీంతో అరెస్ట్ చేసినట్లు తెలిపారు. గతంలో కూడా 11 దొంగతనం కేసులలో నిందితుడిగా ఉన్నాడని తెలిపారు. ఇంటికి తాళం వేసి ఎక్కడైనా వెళ్తున్న సందర్భంలో మీ విలువైన వస్తువులను మీ వెంట గాని, బ్యాంకు లాకర్లో కానీ పెట్టుకోవాలని, అదేవిధంగా మీ ఇంటి పక్క వారికి, పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ప్రజలు ఇండ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ముఖ్యమైన కూడళ్ల వద్ద, గల్లీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం కోసం తమ వంతు సహకారాన్ని అందించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. నేరస్తుని చాకచక్యంగా టెక్నాలజీని ఉపయోగించి పట్టుకోవడంలో కృషి చేసిన సిఐ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, క్రైమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రమేష్, శ్రీనివాస్, కానిస్టేబుల్స్ శ్రీనివాస్, వెంకటేష్, రమేష్, మధుసూదన్‌లకు ఎసిపి నగదు రివార్డులను అందజేసి అభినందించారు.

# బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభం

**-ఈ నెల 7 నుండి 19 వ తేదీ వరకు లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు**


**-జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నాం**

**-ఆలయ ఈవో శ్రీనివాస్**

బీర్పూర్, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఈ నెల 7 వ తేదీ నుండి 19వ తేదీ వరకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో శ్రీనివాస్ తెలిపారు. ఈరోజు నుండి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల (జాతర) లో భాగంగా నిర్వహించే కార్యక్రమాలు, జరుగుతాయని తెలియజేసారు. జాతర కార్యక్రమాలు 7 వ తేదీ శ్రీ స్వామి వారి ఊరేగింపు సేవ, 8 వ తేదీ అంకురార్పణ, ధ్వజారోహణం, 9 వ తేదీ శ్రీ స్వామివారి కల్యాణోత్సవం,10 వ తేది అగ్ని ప్రతిష్టాపన బలి హరణం, 11వ తేదీ వసంతోత్సవం, 12వ తేదీ చందనోత్సవం, డోలోత్సవం తెప్పోత్సవం, 13వ తేదీ ఫార్వట్ ఉత్సవం, 14వ తేదీ వనమహోత్సవం, 16వ తేదీ వేద సదస్సు, 17వ తేదీ , రథోత్సవం,డోపు కథ, మహా పూర్ణహృతి, 18వ తేదీ ఏకాంత ఉత్సవం, 19వ తేదీ ఏకాదశ కలస స్నాపన తిరుమంజనం, కార్యక్రమంలో జరుగును. జాతరకు సంబంధించి ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి ఏవో శ్రీనివాస్ పరిశీలించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) జరుగనున్న నేపథ్యంలో



ఏర్పాట్లన్నీ క్రింది స్థాయి ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఏ ఇబ్బందులు కలుగకుండా ఉండటానికి దేవాలయం తరపున చలువ పందిళ్ళు ఏర్పాటు చే చేస్తున్నామని . సుమారుగా 80వేల నుండి లక్ష మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని , తాగునీటి సౌకర్యం,24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని విద్యుత్ అధికారులకు తెలియజేసినట్టు తెలిపారు. మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉండే విధంగా తెలియజేస్తామని ,అలాగే భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు ఆర్. టి. సి. బస్సులను సమయ పాలనలో నడపాలని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండే విధంగా చూడాలని ఆర్టీసీ వారికి తెలియజేసినట్టు తెలిపారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం జగిత్యాల ధర్మపురి ఆదిలాబాద్ నుండి జాతర స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి (జాతర) ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేయుటకు షిఫ్ట్ ల వారీగా అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుని పార్కింగ్ స్థలంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను కోరినట్టు తెలిపారు. కొండ చివరి ప్రాంతం అయినందున భక్తులు ప్రమాదకరమైన ప్రదేశాలలో ఫోటోలు తీసుకునే సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ప్రమాద సూచికల బోర్డులు, ప్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నమన్నారు. భక్తులందరూ స్వామివారి ఉత్సవాలలో పాల్గొని తరించగలరని తెలియజేశారు.

# కాంగ్రెస్ తోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం

**-ప్రశ్నించే గొంతుకలు కాదు పరిష్కరించే నాయకులు కావాలి**

**-ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:





కాంగ్రెస్ పార్టీతోనే ఉద్యోగ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కళాశాల మైదానం , బతుకమ్మ ఘాట్, కార్గిల్ లేక్, ఇంద్ర పార్క్, రాజీవ్ నగర్ స్టేడియంవాకర్స్ తో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు . ఈసందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారంలో ఉమ్మడి నాలుగు జిల్లాలలో పర్యటించడం జరిగిందన్నారు. చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని తన పర్యటనలో వచ్చిన సమస్యలు ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటన్నిటి పరిష్కరిస్తానని పేర్కొన్నారు . పట్టభద్రులకు ప్రశ్నించే గొంతులు అవసరం లేదని సమస్యలు పరిష్కరించే సత్తా ఉన్న నాయకులు కావాలని వెల్లడించారు. విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనకు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన యేడాది కాలంలోనే నిరుద్యోగ యువతకు 55 వేల ఉద్యోగాలు ఇచ్చి వారికి భరోసా కల్పించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు తాను కృషి చేస్తానని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నర్సయ్య, సంగీతం శ్రీనివాస్, గోలి వెంకటరమణ, డిగ్రీ యాజమాన్య కళాశాల ప్రతినిధి రవీందర్ రెడ్డి , మాసం రత్నాకర్ , వేల్పుల తిరుపతిరెడ్డి, ఆనందం, కనపర్తి జగదీశ్వర్, తోపుల శ్రీనివాస్, సుద్దాల శ్రీనివాస్, రాజు, మల్లేశం, మడుపు ప్రవీణ్ రెడ్డి, యేసు రత్నం, గోనె ఎల్లప్ప, కల్లూరు చందన తదితర నాయకులు పాల్గొన్నారు.

# నేషనల్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన కేజీబీవీ విద్యార్థి సుష్మా

కమలాపూర్, ప్రభాత వార్త:

68 వ ఎస్జిఎఫ్ఐ అండర్ - 19 ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించడానికి విద్యార్థి కౌడగాని సుష్మాను ఎంపిక చేయడంతో కమలాపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం కళాశాల స్పెషల్ ఆఫీసర్ అర్చన, ఉపాధ్యాయులు, సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, కళాశాల కమలాపూర్ మొదటి సంవత్సరం ఎంపిసి విద్యార్థి, పంగిడిపల్లి గ్రామానికి చెందిన కౌడగాని మల్లికార్జున్, కూతురు కౌడగాని సుష్మ 68వ ఎస్జిఎఫ్ఐ నందు ఫెన్సింగ్ ఆడి జాతీయ క్రీడలకి ఎంపిక అయింది. ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన డానికి సుష్మా ఫిబ్రవరి 8, 2025 న పాట్నాకు వెళ్లనుంది. ఆమెకి క్రీడ సామగ్రి సమకూర్చుట పోటికి వెళ్లడం కోసం పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ అర్చన, ఉపాధ్యాయులు, సిబ్బంది, ప్రముఖులు ఈటల సమ్మయ్య, గూడూరు మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య,



ధహగం రమేష్, ఎన్ఆర్ఐ బోడా మల్లారెడ్డి తో సహా శ్రేయోభిలాషులు సుష్మాకు ఆర్థిక సహాయం అందించారు. ఆమె ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడానికి వీలు కల్పించారు. స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ అర్చన, పిఈటి ఎన్. స్వప్న, వారి ఉదార మద్దతు కోసం సహకారికి కృతజ్ఞతలు తెలిపారు.

# పూడిక తొలగించండి

**-అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ**

గోదావరిఖని, ప్రభాతవార్త:



మురుగు నీరు సాఫీగా ప్రవహించేలా యుద్ద ప్రాతిపదికన కాలువల్లో పూడిక తొలగ్నిచాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. గురువారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ లలో పర్యటించారు. ముందుగా 23 వ డివిజన్ భీముని పట్నం సందర్శించి మురుగు నీటి కాలువను పరిశీలించారు. . మురుగు నీటి కాలువల్లో యంత్రాలతో శుభ్రం చేయడానికి వీలుగా కాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగ్నిచి పూడిక తీత పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం 25 వ డివిజన్ టీచర్స్ కాలనీ లో పర్యటించారు. టీచర్స్ కాలనీ లో ఉన్న పార్క్ ను పరిశీలించారు. పార్క్ లో ఆసాంఘీక కార్యకలాపాలు జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. పార్క్ లో చెత్త వేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పరిసరాల వారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. పార్క్ లో మొక్కల సంరక్షణ, భద్రత చూడడానికి సిబ్బందిని కేటాయించాలని ఆదేశించారు. మురుగు నీటి కాలువను శుభ్రం చేయాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. సెప్టిక్ ట్యాంక్ నిర్మించుకోకుండా నేరుగా కాలువల్లో మల వ్యర్థాలు వదులుతున్న వారికి హెచ్చరిక నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆ తరువాత శారదా నగర్ నర్సరీ సందర్శించారు. నర్సరీ లలో పెరుగుతున్న మొక్కల వివరాలు తెలిపే బోర్డులను ప్రదర్శించాలని అన్నారు. అలాగే ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో వివరాలు నమోదు చేయాలని అన్నారు. వచ్చే వర్షాకాలంలో నాటడానికి అవసరమైన మొక్కల జాబితా ఇప్పుడే తయారు చేయాలని ఆదేశించారు. అనంతరం గోదావరిఖని బస్ స్టాండ్ వద్ద ఉన్న నైట్ షెల్టర్ సందర్శించారు. షెల్టర్ లో భద్రత కోసం సి సి కెమెరాలు ఏర్పాటు చేయించాలని అన్నారు. షెల్టర్ ను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అన్ని ఫ్యాన్లు , విద్యుత్ దీపాలు పని చేసేలా చూడాలని అన్నారు. నైట్ షెల్టర్ ఏర్పాటు చేసిన ప్రయోజనం నెరవేరడానికి ఎవరినీ ఎక్కువ రోజులు ఉంచ రాదని , తాత్కాలిక బస కోసమే ఉపయోగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఎస్ ఇ శివానంద్ , ఇ ఇ రామన్ , డి ఇ జమీల్ , ఎ . ఇ. తేజస్విని , మెప్మా టి . ఎం. సి . మోనిక ఉన్నారు.

## ఏసీపీని సన్మానించిన వెన్నంపల్లి గ్రామస్తులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామస్తులు మహిళలు కళాకారులు పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణను గురువారం పెద్దపల్లి ఏసీబీ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసిపి గతంలో కాల్వ శ్రీరాంపూర్ ఎస్సైగా పనిచేశారని ఆయన సేవలు మరువలేనివని గ్రామస్తులు అన్నారు. అదేవిధంగా మరెన్నో ఉన్నత పదవులు అందుకొని సేవా కార్యక్రమాలు చేయాలని ఆశ భావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రమణాచారి , మహిళలు జంగలక్ష్మి ,కలవేన పద్మ , కళాకారులు , శంకర్, రమేష్ , సంపత్, శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు

# జిల్లా ఉమెన్ ఫిషరీష్ ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్‌గా పోలు స్వప్న

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**



ఉమెన్ ఫిషరీస్ ప్రొడ్యూసర్ లిమిటెడ్ కంపెనీ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో జనరల్ బాడీ మీటింగ్ గురువారం రోజున మానకొండూరు మండలం మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా ప్రకృతి పర్యావరణ సంస్థ వ్యవస్థాపకురాలు మూగ జయశ్రీ, ప్రకృతి పర్యావరణ రాష్ట్ర అధ్యక్షులు మాధవరావు, రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్, కంపెనీ సీఈవో చార్లెస్, కంపెనీ ఇంచార్జ్ రాచూరి అరుణాదేవి, పప్పు సమ్మయ్య జిల్లా ఫిషరీస్ డైరెక్టర్, జిల్లా ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి ఫిషరీస్ కూనచ్చుల మహేందర్ ఫిషరీస్ అధ్యక్షులు శ్రీనివాస్ కులకాని మహేష్ గాడచర్ల శ్రీనివాస్, రాజమౌళి, ఎడవేని రామాంజనేయులు గట్టు శ్రీధర్ రజిత తదితరుల ఆధ్వర్యంలో కంపెనీ 500 మంది సభ్యుల సమక్షంలో తొమ్మిది మంది డైరెక్టర్లను చైర్మన్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఇందులో భాగంగా చిగురుమామిడి గ్రామానికి చెందిన పోలు స్వప్న శ్రీనివాస్ ముదిరాజ్ ను చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రభాత వార్త కు తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన 500 మంది సభ్యులకి స్వప్న శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి, పదవి బాధ్యతలు అప్పగించిన కంపెనీ యాజమాన్యానికి స్వప్న మరొక్కసారి కృతజ్ఞతలు తెలిపారు.




## పచ్చునూర్ లో కళాకారులకు డప్పులు అందజేత

**మానకొండూర్,ప్రభాతవార్త :**



మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రొంటాల జమున లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ మాదిగ కళాకారులకు 24 మందికి డప్పులను గురువారం అందజేశారు. ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి పాముల రమణ పాల్గొని మాట్లాడుతూ. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మారెడ్డి గత కొంతకాలంగా గ్రామ అభివృద్ధి కోసం తనవంతుగా సొంత ఖర్చులతో ఎంతో కృషి చేస్తున్నారని, అలాగే గ్రామానికి చెందిన దళిత కళాకారుల కు ప్రోత్సాహంగా రూ. 25 వేల విలువగల డప్పులను అందజేయడం అభినందనీయమన్నారు. ఎస్సీ వర్గీకరణ పై కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదం తెలపడం పట్ల రాష్ట్రంలోని మాదిగ జాతి బిడ్డలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్క మల్లయ్య, దళితులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న పై ఎల్ఎండి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



ఎమ్మెల్సీ చింతపంటి నవీన్ ఎలియాస్ తీన్మార్ మల్లన్న పై కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల రెడ్డి సంఘం ప్రతినిధులు గురువారం ఎల్ఎండి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రెడ్డి కులస్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎల్ఎండి ఎస్ఐ వివేక్ కి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీగా ప్రజల ఓట్లతో ఎన్నికై కౌన్సిల్ లో ప్రమాణం చేసిన నవీన్ (తీన్మార్ మల్లయ్య) రాజ్యాంగ విరుద్ధంగా రెడ్డి కులస్తులను చులకనగా మాట్లాడి, కులాల పేరుతో దూషణ చేయడం, కులాల మధ్యన చిచ్చు పెట్టడం, ప్రజలను రెచ్చగొట్టడం పై ఎల్ఎండీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తిమ్మాపూర్ మండల రెడ్డి సంఘం ప్రతినిధులు సింగిరెడ్డి భాస్కర్ రెడ్డి, కేతిరెడ్డి అంజిరెడ్డి, రామిడి మల్లారెడ్డి, పాశం అశోక్ రెడ్డి, మధుకర్ రెడ్డి, పాపిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, తెలిపారు.

## ఓసిపి 5లో భద్రతా ఆడిట్ తనిఖీ బృందం సందర్శన

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5 ప్రాజెక్టును భద్రతా ఆడిట్ తనిఖీ బృందం గురువారం సందర్శించారు. ప్రాజెక్టుకు సంబంధించి మ్యాప్‌లను వారు ముందుగా పరిశీలించారు. తదనంతరం వ్యూ పాయింట్ వద్దకు వెళ్లి భద్రతకు సంబంధించి చేపట్టిన రక్షణ చర్యలను పరిశీలించారు. కోల్ బెంచెస్, ఫైర్ ఫైటింగ్, వెహికిల్ రవాణా రోడ్లు పరిశీలించారు. ప్రమాదాలు లేకుండా బొగ్గు ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రత ఆడిట్ తనిఖీ బృందం సభ్యులు మధుసూదన్, రాజాజీ, రావుల పాపయ్య, జాన్ జయంత్ బాబు, మదన్ మోహన్, సాయి ప్రసాద్, చంద్రశేఖర్, రమేష్, పొనుగోటి శ్రీనివాస్, ఎ.రవి, అశోక్, మహేష్, మల్లం తిరుపతి, సమ్మయ్య ఉన్నారు.

## వాగేశ్వరిలో ఫ్రెషర్స్ డే హంగామా

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



తిమ్మాపూర్ మండలంలోని స్థానిక వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఫార్మసి లో నూతన విద్యార్థిని విద్యార్థులకు ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని వాగేశ్వరి విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంధ్ర శ్రీనివాస్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ గంధ్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణ నిబద్ధత పట్టుదల మరియు సమయపాలన పాటించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అలాగే ఫార్మా రంగంలో నూతన ఒరవడులను అందిపుచ్చుకొని తక్కువ ఖర్చుతో ప్రయోజనకరమైన ఔషధాలను తయారుచేసి దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఫార్మారంగం అనేది మానవ పుట్టుక ఉన్నంతవరకు ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్క ృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో వాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంధ్ర శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి మెంబర్లు సిహెచ్ ప్రకాష్ రెడ్డి వి వినోద్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన కలెక్టర్

**రూ.రెండు లక్షల ఆర్థిక సాయం**

**తంగళ్ళపల్లి, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:**



తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన దాసరి రమేష్ కు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థిక సాయం అందజేశారు. నేరెళ్ల గ్రామానికి చెందిన దాసరి రమేష్ లలిత దంపతుల పాప బుధవారం ప్రమాదవశాత్తు మరణించగా, బాధిత కుటుం బానికి బుధవారం రాత్రి తక్షణ సహాయం కింద రూ. లక్ష అందజేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం రూ. మరో లక్ష రూపాయల చెక్కును అందజేశారు.

## జాతీయ సమైక్యత శిబిరానికి అల్ఫోర్స్ విద్యార్థిని ఎంపిక

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**



ఈ నెల 11 నుంచి 17వరకు బెంగుళూరులో జరిగే క్యాంపుకు జాతీయ సేవాపథకం ప్రాంతీయ సంచాలకుడు ఆదేశాల మేరకు, శాతవాహన యూనివర్సిటీ పరిధిలో ఈ క్యాంపుకు అల్ఫోర్స్ మహిళా డిగ్రీ,పి.జి. కళాశాలకు చెందిన విద్యార్థి బైరి అక్షిత ఎంపికైనట్లు కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డిగారు తెలిపారు.ఎంపికైన విద్యార్థిని ఆయన పుష్పగుచ్ఛంతో గురువారం సత్కరించారు. జాతిఐక్యతను చాటే విధంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో తమ కళాశాల విద్యార్థిని, భాగస్వామి కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, జాతీయ సేవాపథకం కార్యక్రమఅధికారి గోలి శ్రీనివాస్, అద్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పారమిత స్కూల్ ను సందర్శించిన ఎన్ సి సి కమాండింగ్ అధికారి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**



కరీంనగర్ పారమిత పాఠశాలలోని ఎన్. సి. సి విభాగాన్ని 9 తెలంగాణ బెటాలియన్ ఎన్ సి సి కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రాకేశ్వర్ జస్వాల్, సుబేదార్ మేజర్ సాగర్ సింగ్ సందర్శించారని పారమిత పాఠశాల ప్రధానోపాద్యాయుడు బాలాజీ తెలిపారు. పారమిత పాఠశాలలో 3 సంవత్సరాల పాటు వివిధ దశలుగా అభివృద్ధి చెందిన క్రమాన్ని, ఎన్ సీసీ కార్యక్రమాలను నిర్వహించే విధానాన్ని గురువారం పరిశీలించారు. ఈ క్రమంలో కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్రమాలను చేపట్టే విధానాన్ని ఆయన ప్రశంసించారు.ఈ సందర్భంగా పారమిత పాఠశాలను సందర్శించి, సలహాలు సూచనలు లెఫ్టినెంట్ కల్నల్ రాకేష్ జస్వాల్ చేశారు. పాఠశాల యాజమాన్యం వారిని ఘనంగా సత్కరించారు. ఈ నేపథ్యంలో పారమిత పాఠశాల ఎన్. సి. సి విభాగ అభివృద్ధికి సలహాలు సూచనలు ఇచ్చిన లెఫ్టినెంట్ కల్నల్ , సుబేదార్ మేజర్ సాగర్ సింగ్ లను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ హనుమంతరావు, ప్రధానోపాధ్యాయుడు బాలాజీ ప్రశాంత్, సమన్వయకర్తలు, ఎన్.సి.సి. కేర్ టేకర్ బి. ప్రశాంత్, ఎక్సర్వీస్ మెన్ రమేశ్ లు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు ఎదురవ్వకుండా అన్ని చర్యలు తీసుకోవాలి

**- జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య**

**- లక్కారంను సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి**

**ముత్తారం, ప్రభాతవార్త.**

గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా అధికారులు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అన్నారు. ముత్తారం మండలంలోని లక్కారం గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య గురువారం సందర్శించారు. గ్రామంలోని కంపోస్ షెడ్, నర్సరీ, పంచాయతీ కార్యాలయం, క్రేమిటరియం, జడ్పి పాఠశాలను సందర్శించారు. కంపోస్ట్ షెడ్ నిర్వహణ తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. అదేవిధంగా నర్సరీలో తనిఖీలు నిర్వహించి మొక్కల పెంపకంను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా జడ్పిహెచ్ఎస్‌ను సందర్శించి పరిసరాలను, తరగతి గదులను పరిశీలించారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి ఎస్.గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి ఎస్.దిలీప్ ఉన్నారు.



# జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం పై అవగాహన సదస్సు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం పై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకి ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల అధ్యాపకులకి గ్రామీణ, పట్టణ ఐసిడియస్ అంగన్వాడీ టీచర్స్ కి ఆరోగ్య అవగహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజురాబాద్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చందు, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ హేమలత, ఎంపీఓ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ నులి పురుగుల వలన కలిగే ఇబ్బందులు గురించి నులి పురుగుల వలన పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, తరచూ కడుపు నొప్పితో బాధ పడడం జరుగుతుందని, వాటికి సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 1 నుండి 19 సంవత్సర పిల్లలందరికి ఆల్బెన్డాజోల్ మాత్రలు ఫిబ్రవరి 10 సోమవారం రోజున తప్పకుండా పిల్లలందరికి వేయించాలని సూచించారు. 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకి సగం మాత్ర, 3 నుండి 19 సంవత్సరాల పిల్లలకి పూర్తి 400 యంజి మాత్ర వేయాలని అన్నారు. తప్పిపోయిన పిల్లలకి ఈ నెల 17న మళ్ళీ వేయడం జరుగుతుందని తెలిపారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాజేష్, చందన, డిస్టిక్ హెల్త్ ఎడ్యుకేటర్ వనజాల ప్రతాప్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్లు అరుణ, రత్నకుమారి, కుసుమ కుమారి, అన్ని పాఠశాలల, కళాశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగం కులస్తులకు ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలలో బేడ బుడగ జంగం కులస్తులకు ప్రాధాన్యత కల్పించాలని, బుడగ జంగం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు అన్నారు. జమ్మికుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... గతంలో సుప్రీంకోర్టు వర్గీకరణ విషయంలో సానుకూలంగా తీర్పు ఇచ్చినందుకు ఏడుగురితో కూడిన ధర్మాసనానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎలక్షన్ ముందు కాంగ్రెస్ పార్టీ ఉప కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 37 కార్పొరేషన్ లో ఏర్పాటు చేసి వాటికి చైర్మన్ కూడా నియమించారు. వెనుకబడ్డ ఉపకులాలైన వారికి వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నామని అన్నారు.

## వైభవంగా శ్రీ సుదర్శన నరసింహ హవనం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని శ్రీ భగవద్గీత జ్ఞాన మందిరంలో గురువారం శ్రీ సుదర్శన నరసింహ హవనం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. జమ్మికుంట శ్రీ భగవద్గీత జ్ఞాన మందిరం సేవా సంఘం 36వ వార్షికోత్సవం పురస్కరించుకొని గురువారం శ్రీ సుదర్శన నరసింహ హవనం కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సుదర్శన నరసింహావన కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు మరిగంటి సంతోషాచారి, వేద పండితులు నిఖిల్ ఆచారి, రఘునందన్ ఆచారి, వెంకటాచార్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా హావన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

## లేబర్ వెల్ఫేర్ బోర్డు నిధులను కాపాడుకుందాం

### - సిఐటియు భవన నిర్మాణ సంఘం పిలుపు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



లేబర్ వెల్ఫేర్ బోర్డు నిధులను కాపాడుకుందాం అని సిఐటియు భవన నిర్మాణ సంఘం పిలుపునిచ్చారు. బోయినిపల్లి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో పత్రిక సమావేశం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండలాల గ్రామాలలో భవన నిర్మాణ కార్మికులకు వైద్య పరీక్షల పేరిట వైద్య బృందం గ్రామాలకు వచ్చి లేబర్ కార్డు ఉన్న ప్రతి భవన నిర్మాణ కార్మికునికి ఆరోగ్య పరీక్షల పేరిట రక్తం తీసుకుంటూ తూతూ మంత్రంగా రిపోర్ట్ ను తయారు చేసి లేబర్ సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను కాజేయడానికి పెద్ద ఎత్తున రాష్ట్ర లేబర్ కమిషనర్ డిపార్ట్మెంట్ కుట్రలు చేస్తున్నారు కాబట్టి ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికుడు గ్రామాలకు వైద్య బృందం వస్తే వాపస్ పంపియాలని జిల్లా భవన నిర్మాణ రంగం సంఘం సిఐటియు పిలుపునిచ్చారు. అలాగే భవన నిర్మాణ కార్మికులు ఎవరు వైద్య పరీక్షలు చేసుకోవద్దని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భవన నిర్మాణ రంగం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్, భవన నిర్మాణ కార్మికులు బొజ్జ శీను, గుంటి రాజు, ఎడపల్లి శీను, బొడ్డు దుర్గేశం, బొడ్డు బాబు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానంతో మరో ఇద్దరి జీవితంలో వెలుగులు

### సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి బీష్మాచారి

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:

మరణానంతరం మట్టిలో వృథాగా పోయే నేత్రాలను దానం చేయడం వల్ల మరో ఇద్దరి జీవితంలో వెలుగులు నింపవచ్చని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి బీష్మాచారి అన్నారు. నేత్ర దాత అయిత సత్యనారాయణ సంస్మరణ సభను కరీంనగర్ జిల్లాలోని వీణవంక గ్రామంలో గల వారి నివాసం వద్ద సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎం.నరహరి ఆధ్వర్యంలో నిర్వహించారు. అతిథులుగా సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి పాల్గొని మృతుని బంధు మిత్రులకు నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. అనంతరం నేత్రదాత కుమారుడు కోడలు అయితా శివశంకర్ రజిత, కూతురు అల్లుడు బెజగం ప్రగతి మధుకు సదాశయ ఫౌండేషన్ జ్ఞాపిక అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జమ్మికుంట కన్వీనర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, వీణవంక డీలర్ శ్రీధర్, ఓదెల కార్యదర్శి క్యాతం మల్లేశం పాల్గొని నేత్రదాతకు నివాళులు అర్పించి కుటుంబానికి అభినందనలు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవయవ, శరీర నేత్ర దానాలపై అవగాహన సదస్సును ఇన్ఛార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు యం.నరహరి, ఓదెల కార్యదర్శి క్యాతం మల్లేశం కంటి, అవయవ, శరీర దానాలపై వివరించారు.

# హుజూరాబాద వార్త



## టియుడబ్ల్యూజె మహాసభలను విజయవంతం చేయాలి

కొడిమ్యాల, ప్రభాతవార్త:




జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బుర్ల రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు గంగాధర్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈనెల 9వ తేదీన వేములవాడలో జరగనున్న మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రామ్ గోపాల్ జిల్లా అధ్యక్షులు షికారి రామకృష్ణ ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వాటిని పరిష్కరించుకునే దిశగా పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరేష్, గౌరవ అధ్యక్షులు సతీష్ రావు, సభ్యులు రఫిక్ మహిపాల్, చంద్రశేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## విలేఖరిని పరామర్శించిన మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్

ఓదెల ప్రభాతవార్త



ఓదెల మండల కేంద్రంలో వార్త జాతీయ దినపత్రిక విలేకరి చెరుకు శంకరయ్య యొక్క తండ్రి చెరకు రాజవీరు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో గురువారం 3వ రోజు సందర్భంగా రాజవీరు చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ అలాగే రాజావీరు కుటుంబ సభ్యులు భార్య లక్ష్మి కుమారులు వార్త విలేఖరి శంకరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ వాస్, మహేష్, వీరస్వామి, పృథ్వీరాజ్ లతోపాటు వారి కోడల్లను కూతులను అల్లులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపినారు ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాం మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ తో పాటు సూత్రాల శ్రీనివాస్ సూత్రాల రవి రజక సంఘం అధ్యక్షులు మేడిచెల్మిల చంద్రయ్య సూత్రాల స్వామి చెరుకు సదానందం చెరకు సదయ్య రామడుగు వెంకటేష్ రామడుగు ఓదెలు శాతల్ల విష్ణు ఇతర రజక సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రమణను మర్యాదపూర్వకంగా కలిసిన బి ఆర్ఎస్ నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్సీ ఎల్ . రమణ ని మర్యాద పూర్వకంగా కలిసిన జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల బిఆర్ ఎస్ నాయకులు.. ఈనెల 9వ తేదీ నుండి జరుగబోయే బీర్పూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవ మహోత్సవాలలో పాల్గొనాలని ఎమ్మెల్సీ ఎల్. రమణ కు బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను అందజేసిన నాయకులు..

# భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలు, బాలికలకు న్యాయం జరిగేలా కృషి

**-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**
**-భరోసా సెంటర్ వార్షికోత్సవ సందర్భంగా బాధితులకు ఆర్థిక సహాయం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలు, బాలికలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్‌లో బాధిత మహిళలు, బాలికలకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతోపాటు వారికి పోలీస్ అండగా ఉందనే మన్కోదైర్యం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ ప్రారంభించి సంవత్సరా కాలం అవుతున్న సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ హాజరై బాధితులతో మాట్లాడి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని తెలిపారు. భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందించడానికి, ఆపదకు లోనైన వారికి పోలీస్ స్టేషన్లకు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు. హింస, లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలు మరల ఇటువంటి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సెంటర్ యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు, బాలికలకు సంబంధించిన కేసు పోలీస్ స్టేషన్‌లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు అండగా ఉంటూ వారి మానసిక పరిస్థితి గురించి తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ, భరోసా సెంటర్ల గురించి అందరికీ అవగాహన కల్పిస్తున్న భరోసా సెంటర్ సిబ్బందిని సిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, ఎసిపి జి.కృష్ణ, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐలు లక్ష్మణ్ రావు, మల్లేష్‌లు, భరోసా సెంటర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుని కుటుంబానికి రూ.13లక్షల నష్టపరిహారం ఇచ్చేందుకు ఒప్పందం

**సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి**

గోదావరిఖని, ప్రభాతవార్త:



అంతర్గాం మండలంలోని గోలివాడలో గల పార్వతీ పంప్‌హౌస్ బోర్‌వెల్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుని కుటుంబానికి రూ.13లక్షల నష్టపరిహారం ఇచ్చేందుకు ఒప్పందం జరిగిందని సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి తెలిపారు. ఈ నెల 5న పార్వతీ పంప్‌హౌస్ బోర్‌వెల్‌లో ఇరుక్కున్న పంపును వెలికి తీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కొక్కెం తగిలి గుండబోయిన సంపత్ అనే కార్మికుడు మృతిచెందాడు. చనిపోయిన సంపత్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోస్టుమార్టం జరిగేది లేదని గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కుటుంబ సభ్యులు, వారి మిత్రులు, కాంగ్రెస్, సిఐటియు నాయకులు అర్ధరాత్రి వరకు ఆందోళన చేశారు. చివరికి పంప్ హౌస్ నిర్వహణ చేపడుతున్న కాంట్రాక్టర్, మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రా లిమిటెడ్ యాజమాన్యం పోలీసుల సమక్షంలో చర్చలు జరిపింది. సుదీర్ఘ చర్చల అనంతరం చనిపోయిన సంపత్ కుటుంబానికి 13 లక్షల రూపాయలు నష్టపరిహారం ఈ నెల 20 లోపు చెల్లిస్తామని, దహన ఖర్చులకు ఒక లక్ష రూపాయలు ఇస్తామని, అతని భార్యకు తగిన ఉద్యోగం కల్పించడానికి యాజమాన్యం అంగీకరించడం జరిగిందని ఎం.రామాచారి వివరించారు. ఎంఈఐఎల్ యాజమాన్య వారు దహన ఖర్చుల కోసం వెంటనే లక్ష రూపాయలు సంపత్ భార్య గుండబోయిన స్వప్న చెల్లించడం జరిగిందని తెలిపారు. చనిపోయిన సంపత్ కుటుంబానికి మానవతా దృక్పథంతో ఆదుకోవడానికి జరిగిన శాంతియుత ఆందోళనకు సహకరించిన పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉరిమెట్ల రాజలింగం, పెండ్యాల మహేష్, పూదరి సత్తయ్య గౌడ్, సిఐటియు నాయకులు ఎన్.బిక్షపతి, గీట్ల లక్ష్మారెడ్డి, ఎంఈఐఎల్ యాజమాన్య ప్రతినిధులుగా ఎజిఎం బి.మురళీకృష్ణా రెడ్డి, సైట్ ఇన్‌ఛార్జి రమేష్, సంపత్ స్వగ్రామం దామెర కాంగ్రెస్ నాయకులు కడారి రాజేందర్, ఠాకూర్ రామ్ సింగ్‌తోపాటు పంప్ హౌస్‌లో పనిచేస్తున్న కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విజయవాడ టు మహా కుంభమేళాకు సైకిల్‌పై ప్రయాణం

**-భారతీయులందరు క్షేమంగా ఉండాలని యాత్ర**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



జయవాడకు చెందిన ఓ శివ భక్తుడు తన సైకిల్ పై మధ్య ప్రదేశ్ లోని ప్రయాగరాజ్ త్రివేణి సంగమం లో జరుగుతున్న మహాకుంభ మేళాకు సైకిల్ పై యాత్ర చేపట్టాడు. వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ లో ని విజయవాడ వన్ టౌన్ ఏరియా లోని వైశ్య కులానికి చెందిన వక్కలగడ్డ రామకృష్ణ 55 ఏళ్ల వయసు గల శివ భక్తుడు తన సైకిల్ కు ముందు భాగంలో పార్వతీ పరమేశ్వరుని చిత్రపటం పెట్టుకొని, సైకిల్ కు వెనుక భాగం బట్టలు ఇతర సామాన్లు బ్యాగులో పెట్టుకుని ఈ నెల 3 న సోమవారం వసంత పంచమి రోజున తన స్వగ్రామమైన విజయవాడ నుండి సైకిల్ పై బయలుదేరి పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మీదుగా వెళుతున్న సందర్భంలో వార్త దినపత్రిక విలేఖరి పలకరించగా భారతీయులందరు క్షేమంగా ఉండాలని ,లోక కళ్యాణం కొరకు సైకిల్ పై విజయవాడ నుండి బయలుదేరి ఉత్తర ప్రదేశ్ ప్రయాగ, వారణాసి, గయా వరకు సైకిల్ పై యాత్ర చేస్తున్నట్టు భక్తుడు పేర్కొన్నాడు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా చూడాలి

జూలపల్లి,ప్రభాతవార్త:



వేసవిలో తాగునీటి ఎద్దడి సమస్యలు తలెత్త కుండా ముందు జాగ్రత్తలు తీసుకునేం దుకు గురు వారం రోజున వడకపూర్, బాలరాజుపల్లి గ్రామాల్లో గ్రామపం చాయతీ, మిషన్ భగీరథ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిం చారు.గ్రామాల్లో పైపులైన్ లీకేజీలు,గేటువాల్,రక్షిత మంచినీటి బావులు,వాటర్ ట్యాంకులు, చేతిపంపులను పరిశీలించారు. తాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా తీసుకోవాల్సి న చర్యలు, ముందస్తు ప్రణాళికలపై సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ అనిల్ రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ శివప్రసాద్ వడకాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రేవతి,బాలరాజు పల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నపై ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రెడ్డి సామాజిక వర్గంపై తీన్మార్ మల్లన్న అలియాస్ ఎమ్మెల్సీ చింతపండు నవీన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌లో రామగుండం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి.ప్రవీణ్ కుమార్‌కు ఎన్టీపీసీ రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం ఎన్టీపీసీ ఏరియా అధ్యక్షుడు మొగుసాల రమణారెడ్డి రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు సరికాదని అన్నారు. ఇటువంటి పోకడలతో తీన్మార్ మల్లన్న శాంతియుతంగా ఉన్న సమాజంలో విఘాతం కలిగేలా చేస్తున్నాడని అన్నారు. ఇటువంటి వాళ్ళను ఉపేక్షించి వదిలేస్తే ఇతరులు అవకాశంగా తీసుకునే అవకాశం ఉన్నదని, తీన్మార్ మల్లన్నపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ముదిగంటి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొరండ్ల జనార్దన్ రెడ్డి, జన్నంపల్లి కృష్ణారెడ్డి, గుడిపాటి తిరుపతి రెడ్డి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ కె.రాఘవ రెడ్డి, కూర మహేశ్వర్ రెడ్డి, దొండపాటి మహేందర్ రెడ్డి, గాదె తిరుపతి రెడ్డి, మందాటి మహేందర్ రెడ్డి, గట్ల రాంరెడ్డి, కొప్పురపు రమణా రెడ్డి, సుంకరి కొండాల్ రెడ్డి తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## న్యాయవాదుల విధుల బహిష్కరణ

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



వరంగల్ జిల్లా హనుమకొండ బార్ అసోసియేషన్ సభ్యుడు శ్రీ గంధం శివ పైన హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ సీతారాం రెడ్డి బృందం దాడి చేసి బలవంతంగా పోలీసు వెహికల్ లో ట్రాఫిక్ స్టేషన్ తీసుకు వెళ్లడం సంఘటన అత్యంత దారుణమని సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఖండించింది. ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్, తెలంగాణ రాష్ట్ర పిలుపు మేరకు సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించాలి

కాల్వశ్రీరాంపూర్-ప్రభాతవార్త:



కుష్టి వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించాలని డిప్యూటీ పారా మెడికల్ అధికారి బి దేవి సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని క్రీసెంట్ ప్రైవేటు పాఠశాలలో కుష్టు వ్యాధి నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవి సింగ్ మాట్లాడుతూ శరీరం పైన మొద్దు బారిన మచ్చలు ఏర్పడి స్పర్శ లేకపోవడం, రాగి రంగు వర్ణంతో ఉండి శరీరం పాలిపోవడం, మచ్చలపై చెమటలు రాకపోవడం తదితర సమస్యలు ఉన్న వాటిని కుష్టివ్యాధిగా నిర్ధారించాలి అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వం ప్రజా ఆరోగ్య శాఖ జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు స్లాక్ కార్యక్రమమ ద్వారా కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాలు అన్ని ఉన్నత పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతుంది అన్నారు. కుష్టి వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా ఉంటుంది అన్నారు. కుష్టి వ్యాధి ఉంటే ఆ వ్యక్తికి ఎండిటి చికిత్స ద్వారా వైద్యం అందించవచ్చును అన్నారు. అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు లభిస్తాయి అన్నారు. అందులో భాగంగా క్రీసెంట్ పాఠశాలలో కుష్టు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేందర్ , పి హెచ్ ఎన్ భాగ్యలక్ష్మి, హెచ్ ఈ ఓ శ్రీనివాస్ వినీత్, ఏఎన్ఎం సరోజన, ఆశాలుశారద, సరోజన, భూలక్ష్మి ,మోనిక, హెచ్ఎం నసీర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏసీపీని సన్మానించిన వెన్నంపల్లి గ్రామస్తులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామస్తులు మహిళలు కళాకారులు పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణను గురువారం పెద్దపల్లి ఏసీబీ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసిపి గతంలో కాల్వ శ్రీరాంపూర్ ఎస్సైగా పనిచేశారని ఆయన సేవలు మరువలేనివని గ్రామస్తులు అన్నారు. అదేవిధంగా మరెన్నో ఉన్నత పదవులు అందుకొని సేవా కార్యక్రమాలు చేయాలని ఆశ భావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రమణాచారి , మహిళలు జంగలక్ష్మి ,కలవేన పద్మ , కళాకారులు , శంకర్, రమేష్ , సంపత్, శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు

## మహిళ పై అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తి కి రిమాండ్

బోయినిపల్లి, ప్రభాత వార్త:

మహిళతో అసభ్యంగా ప్రవర్తించి ఆమె ఇంట్లోకి వెళ్లి ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించి తమ కుటుంబ సభ్యులను ఆమెను చంపుతానని బెదిరించిన వ్యక్తిపై 1 సంవత్సరం జైలు శిక్ష, 7 వేల రూపాయలు జరిమానాను వేములవాడ జెఎఫ్‌సిఎం కోర్ట్ విధించారు. వివరాల్లోకి ప్రకారం.... 2016 జనవరి 4 సంవత్సరంలో ఎడపల్లి స్వప్న తండ్రి రామయ్య (కులం ఎస్సీ మాదిగ గ్రామం బోయినిపల్లి) అను ఆమెతో బోయినిపల్లి గ్రామానికి చెందిన కన్నం రాజు తండ్రి పేరు ఎల్లయ్య (ఎస్సీ మాదిగ) అను అతడు సదరు మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి అసభ్యకర మాటలు తిడుతూ ఇంట్లోకి వెళ్లి ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆమెను ఆమె కుటుంబ సభ్యులను చంపుతానని బెదిరించిన వ్యక్తిపై సదరు మహిళ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి చార్జిషీట్ కోర్టుకు సమర్పించగా కోర్టు సాక్షులను విచారించి కన్నం రాజు కు శిక్షను విధించారని మండల ఎస్ఐ పృధ్వీరాజ్ గౌడ్ తెలిపారు.

## విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ


హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



గురువారం హుజురాబాద్ పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న జ్ఞానాన్ని వెలికి తీయుటకు టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని అన్నారు. గంగిశెట్టి మధురమ్మ మెమో రియల్ ట్రస్ట్ చైర్మన్ జగదీశ్వర్ విద్యారంగానికి చేస్తున్న సేవలు ప్రశంస నీయమని అన్నారు. పిల్లలకు పరీక్షలు పెట్టి వారిలో నిబిడీకృతంగా ఉన్న విజ్ఞానాన్ని పైకి తీస్తున్నారని అన్నారు. ఇంతే కాకుండా వారికి ప్యాడులు, పెన్నులు, ఇతర సామాగ్రిని ఇవ్వడం అభినంద నీయమన్నారు. ఈ కార్య క్రమంలో ట్రస్ట్ చైర్మన్ జగదీశ్వర్, ప్రిన్సిపాల్ ఆఖ్యారపు రాణి, కే. అశ్వద్, ఎం. అరవింద్, ఏ. సిద్ధార్థ, జి. వినాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కళాకారులకు ఘన సన్మానం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ఢిల్లీ రిపబ్లిక్ డే వేడుకల్లో భూపాల్ లో జరిగిన వేడుకల్లో పాల్గొని పేరు సాధించిన హుజురాబాద్ ప్రాంతానికి చెందిన కళాకారులను గురువారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రాంత ఖ్యాతిని దేశవ్యాప్తం చేశారని అభినందించారు. గ్రామీణ కళలకు బహుళ పేరు వచ్చే విధంగా కృషి చేసిన కళాకారులందరి కృషి గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, ఉమ్మడి జిల్లా ఇంచార్జీ రుద్రారపు రామచంద్రం, రాష్ట్ర నాయకులు మారేపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, జిల్లా అధికార ప్రతినిధి తుంగ ఆంజనేయులు, ఇమ్మడి శ్రీధర్, సాంస్కృతిక కళాకారుల సమైక్య జిల్లా అధ్యక్షులు వైయస్ శర్మ, కళాకారులు అందాసి నారాయణ, కళాబృందం, ఎండి. రఫీ, మొలుగూరి ప్రభాకర్, మాడుగుల ఓదెలు, తునికి సమ్మయ్య, రుద్రారపు రవితేజ, కోడూరి సమ్మయ్య పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



జాతీయ నులి పురుగు దినోత్సవంను పురస్కరించుకొని ఈనెల 10న హుజురాబాద్ మండలంలోని పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికి ఆల్బెండజోల్ మాత్రలు అందజేయాలని చెల్పూర్ పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ మధు అన్నారు. గురువారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10న పిల్లలందరికి నులి పురుగు నివారణ కోసం వారు చదువుకునే పాఠశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ జరుగుతుందని, వాటిని వారు వేసుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ నెల 10న మాత్రలు వేసుకొని పిల్లలు ఎవరైనా ఉంటే 17న తిరిగి వారికి వేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్, హెచ్ఈఓ విజేందర్ రెడ్డి, సూపర్ వైజర్ రవి, హెల్త్ అసిస్టెంట్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ను కొత్త మండలంగా ప్రకటించాలని డిమాండ్

-- ధర్నా, రాస్తారోకో చేపట్టిన ఉప్పల్ జేఏసీ నాయకులు



**కమలాపూర్, ప్రభాత వార్త:** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామాన్ని కొత్త మండలంగా ప్రకటించాలని ఉప్పల్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఉప్పల్ చుట్టూ ఉన్న వివిధ గ్రామాలను కలిపి ఉప్పల్ ని కొత్త మండలంగా ప్రకటించాలని కోరుతూ ఉప్పల్ గ్రామంలో హుజురాబాద్ – పరకాల ప్రధాన రహదారిపై భారీ ధర్నా, రాస్తా రోకోను నిర్వహించారు. ధర్నా రాస్తారోకో, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తమ డిమాండ్ నెరవేరకపోతే వారు రాబోయే స్థానిక ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఉప్పల్ మేజర్ గ్రామ పంచాయతీనీ మండలంగా ప్రకటించేందుకు అవసరమైన అన్ని అర్హతలు ఉన్నాయని పేర్కొంటూ ప్రభుత్వం వెంటనే ఉప్పల్‌ను కొత్త మండలంగా ప్రకటించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మునుపటి ప్రభుత్వం ఉప్పల్ మండలంగా మారుతుందని వాగ్దానం చేసిందని, అయితే అలా చేయడంలో విఫలమైందని వారు పేర్కొన్నారు. ఉప్పల్ గ్రామ ప్రజలు నిర్వహించిన ధర్నా, రాస్తారోకో కార్యక్రమానికి అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయి. గ్రామస్తులు తమ డిమాండ్ నెరవేరే వరకు తమ నిరసనను కొనసాగించాలని నిశ్చయించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో జేఏసీ నాయకులు, గ్రామ ప్రజలు, యువత, వివిధ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేత్ర, అవయవ, శరీర దానాల పై అవగాహన

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఐత సత్యనారాయణ సంస్మరణ సభ ను పురస్కరించుకొని హాజరైన బంధుమిత్రులకు సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం. నరహరి ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, జాతీయ కార్యదర్శి భీష్మా చారీలు నేత్ర, అవయవ, శరీర దానాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నేత్ర దాత కోడలు, కుమారులు శివశంకర్ రజిత, కూతురు, అల్లుడు బెజగం ప్రగతి, మధు లకు సదాశయ ఫౌండేషన్ జ్ఞాపిక ను అందజేసి ధన్యవాదాలు తెలిపారు. సదాశయ ఫౌండేషన్ జమ్మికుంట మండల అధ్యక్షుడు గర్రేపల్లి వెంకటేశ్వర్లు, వీణవంక రేషన్ డీలర్ శ్రీధర్, ఓదెల కార్యదర్శి క్యాతం మల్లేష్ లు నేత్రదాతకు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## అయోడిన్ లోపంపై విద్యార్థులకు అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త



అయోడిన్ లోపం వల్ల కలిగే శారీరక రుగ్మతలచొప్పదండి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థులకు ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రాజెక్ట్ లో భాగంగా చేపట్టిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి డి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ అయోడిన్ లోపం ద్వారా థైరాయిడ్ గ్రంధి నుండి థైరాక్సిన్ హార్మోను విడుదల తగ్గడం ద్వారా అనేక అనర్థాలు కలుగుతున్నాయని, ముఖ్యంగా పిల్లల్లో జ్ఞాపక శక్తి, గ్రహణ శక్తి లోపించడం, శారీరక మానసిక ఎదుగుదల తగ్గడం వంటి లోపాలు కలుగుతాయని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమ రిసోర్స్ పర్సన్ వంశీకృష్ణ సమతుల ఆహారం ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం పిల్లలకు క్విజ్ పోటీలు నిర్వహించి సంస్థ తరఫున బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తోపాటు కరీంనగర్ జిల్లా ఐజి డి డిస్టిక్ కోఆర్డినేటర్ మిట్టపల్లి లిటిల్ ఐసిడి స్టాఫ్ మెంబర్స్ నవీన్ అర్చన ఎల్లా దాస్. మోనిక తదితరులు పాల్గొనడం జరిగింది

## అంగరంగ వైభవంగా అయ్యప్ప ఆలయ రెండవ వార్షిక పండుగ వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ పూజారి ఇందుర్తి జానకి రామారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉదయం గణపతి హోమం, అష్టోత్తర పూజలు, 108 కలషాలతో ఘటాభిషేకం నిర్వహించి అయ్యప్పకు ప్రత్యేక పూజలు చేపట్టారు. మధ్యాహ్నం ఆలయంలో అన్నదానం నిర్వహించగా, సాయంత్రం దివ్య పడిపూజ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వేదమంత్రోత్సవంల నడుమ అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించి పడిపూజ మహోత్సవాన్ని కొనసాగించారు. పలు రకాల అభిషేకాలు నిర్వహించి అయ్యప్పను పూజించగా భక్తులు భక్తిశ్రద్ధలతో భోజనాలు చేసి స్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర సేవాసమితి ఆలయ కమిటీ చైర్మన్ నేరెళ్ల అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తవుటం కరుణాకర్, మోటం కుమారస్వామి, భూపతి శివశంకర్, విద్యాసాగర్, జక్కు కృష్ణమూర్తి, సదాచారి, సమ్మయ్య గౌడ్, సుధాకర్, నంగునూరు సాగర్, చీరాల సాంబయ్య, నాగేందర్, రాజేశం, హరి, నరేందర్ రెడ్డి, చంద్రారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# భవాని జీవితం చీకటిలో... కిడ్నీ వ్యాధితో పోరాటం

**- ఆపన్నహస్తంకై ఎదురుచూపు....!!!**

కమలాపూర్, ప్రభాత వార్త:



ఒకసారి నేను ఒక నర్సు కావాలని కలలు కన్నాను, రోగులను చూసుకోవడం, అవసరమైన వారికి ఆశను కలిగించడం, ఇప్పుడు నా స్వంత జీవితం సమతుల్యతలో వేలాడుతోంది. నేను ప్రతి శ్వాస కోసం పోరాడవలసి వస్తుంది. హన్మకొండ జిల్లాలోని కమలాపూర్ మండలంలోని మర్రిపల్లి గూడెం గ్రామానికి చెందిన యువ నర్సింగ్ విద్యార్థి భవాని... తీవ్రమైన మూత్రపిండ వ్యాధితో పోరాడుతున్నారు. ఆమె నర్సుగా. ఇతరులకు శ్రద్ధగా ఉండాలనే సంకల్పం ఉన్నప్పటికి, భవానీ యొక్క సొంత ఆరోగ్యం వినాశకరమైన మలుపు తీసుకుంది. నాలుగు సంవత్సరాల క్రితం భవాని కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నట్లు నిర్ధారణ అయింది. ఇది క్రమంగా మరింత దిగజారింది. ఆమెకు రెగ్యులర్ డయాలసిస్ చేయించుకోవడం తప్ప వేరే మార్గం లేదు. ఏదేమైనా ఆమె చికిత్స యొక్క ఆర్థిక భారం అధికంగా మారింది. నిధుల కొరత కారణంగా ఆమె తరచూ ఆమె డయాలసిస్ సెషన్లను కోల్పోవలసి వస్తుంది. విషయాలను మరింత దిగజార్చడానికి భవానీ కంటి చూపును కోల్పోయింది. ఆమె తన నర్సింగ్ అధ్యయనాలను కొనసాగించడం లేదా తనను తాను చూసుకోవడం అసాధ్యం. ఆమె కుటుంబం, మంచి ఉద్దేశ్యంతో ఉన్నప్పటికి, అవసరమైన సహాయాన్ని అందించ లేకపోయింది. భవానీ తన పోరాటాలను ఒంటరిగా ఎదుర్కోవటానికి వదిలివేసింది. భవానీ ఆరోగ్యం క్షీణిస్తూనే ఉన్నందున ఆమెకు సహాయం అవసరం. ఆమె కథ భారతదేశంలో చాలా మంది యువకులు ఎదుర్కొంటున్న పోరాటాల యొక్క హృదయ స్పందన రిమైండర్. వారు తగినంత వైద్య సంరక్షణ లేదా ఆర్థిక సహాయం లేకుండా తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో పోరాడుతున్నారు. మీరు భవానీకి సహాయం చేయగలరా...? ఆమె డయాలసిస్ చికిత్స లేదా ఆమె రోజువారీ అవసరాలకు సహాయం కోసం ఒక చిన్న సహకారం కూడా ఆమె జీవితంలో గణనీయమైన తేడాను కలిగిస్తుంది. మీ మద్దతు భవానీ పోరాటం కొనసాగించాల్సిన ఆశ యొక్క కిరణం కావచ్చు.



# పట్టపద్రులల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపించండి

**న్యాయవాదులను అభ్యర్థించిన**

**ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

2025 మార్చి నెలలో జరిగే కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను గెలిపించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. మంగళవారం వేములవాడ బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులను కలిసి ఓటు అభ్యర్థించిన ఆయన మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో తక్కువ మెజారిటీతో ఓడిపోయానని, పట్టభద్రుల హక్కులకై మండలిలో పోరాడుతానని, న్యాయవాదిని అయిన నన్ను గెలిపించాలని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల గౌడ్, పొత్తూరు అనిల్ కుమార్, విద్యాసాగర్ రావు, కొడిమ్యాల పురుషోత్తం, పెంట రాజ్ కుమార్, కందుల క్రాంతి కుమార్, కటకం జనార్ధన్, బొడ్డు



గంగరాజు, బొజ్జ మహేందర్, గుడిసె సుదర్శన్ ,బొజ్జ నరేష్, సాగరం శ్రీధర్ తదితరులున్నారు

# అక్రమ మట్టి తరలింపుపై రెవెన్యూ అధికారుల కొరడా

**-రెండు ట్రాక్టర్లు సీజ్**

చందుర్తి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల గ్రామ శివారులోని మల్లెగుట్ట ప్రాంతం నుంచి అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గురువారం చందుర్తి రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పట్టుకున్నారు. ఆర్ ఐ శ్రీనివాస్ కథనం ప్రకారం.... రామారావు పల్లెకు చెందిన రైతులు గుట్ట ప్రాంతాం నుంచి మట్టి ఎలాంటి అనుమతి లేకుండా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు దాడులు చేసి రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్ల కు డ్రైవర్లు లేకపోవడంతో సంఘటన స్థలంలోని సీజ్ చేసినట్లు తెలిపారు. మట్టి తరలిస్తున్న రైతుపై కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. డ్రైవర్ల సహకారంతో శుక్రవారం చందుర్తి పోలీస్ స్టేషన్లకు ట్రాక్టర్లను తరలించనున్నట్లు వివరించారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ భూమిని చదును చేసి మట్టిని తరలిస్తున్నారు.

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో నుండి కరీంనగర్ కు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీసులు తెల్లవారుజామున పట్టుకున్నట్లు గురువారం తెలిపారు. మండలంలోని మానేరు వాగులో నుండి అక్రమంగా ఇసుకను కరీంనగర్ వైపుగా వెళ్తుండగా మానకొండూరులో మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. పట్టుబడ్డ ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ తరలించినట్లు తెలిపారు. మండలంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల పై గతంలో కూడా కేసు నమోదైనప్పటికీ ట్రాక్టర్ యజమానులకు కేసులకు భయపడకుండా యధావిధిగా అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ల లో తరలిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా యజమానులపై అధికారులు కఠినంగా శిక్షిస్తేనే అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయవచ్చని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# బిజెపి మండల కార్యవర్గానికి సన్మానం

చందుర్తి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన మండల బిజెపి కార్యవర్గ సభ్యులకి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మొకేలే విజేందర్ ఆధ్వర్యంలో గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు, వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య నూతనంగా ఎన్నికైన ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులకు, కార్యదర్శులకు,కార్యవర్గ సభ్యులకు సన్మానం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ ని బలోపేతం చేయాలని కోరారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థుల్ని గెలిపించుకోనె విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో నాయకులు లోకోజీ సతీష్, ఎల్లలా తిరుపతి రెడ్డి, మ్నట్కు మల్లేశం, మర్రి మల్లేశం, అయోధ్య పర్షరాములు,.కొక్కుల నరేష్,నాయుని బాపు రెడ్డి,పత్తిపాక శ్రీనివాస్, కమలాకర్,గంగిపెల్లి మల్లేశం,ఉగిలే శ్రీనివాస్, చిలుముల హనుమయ్య చారి, బద్దం తిరుమల్ రెడ్డి, మహేష్, రవి నాయక్, సాగర్, గడ్డం రగు, జలగం శ్రీనివాస్ రావు, రాజు, ఈగ శ్రీధర్, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరా పై స్పెషల్ డ్రైవ్

ప్రభాతవార్త ఎలిగేడు:

వేసవిలో మంచి నీటి ఎద్దడి రాకుండా ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలని ఎంపీడీవో భాస్కరరావు ఎం పి ఓ అరిఫ్ హుస్సేన్లు అన్నారు గురువారం ఎలిగేడు మండలం రాములపల్లి రాకట్దేవ్పల్లె గ్రామాలలో త్రాగునీటి సరఫరా పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు మంచినీటి బావులను చేతిపంపులను గ్రిడ్ఏఈ సూర్య తేజలతో కలిసి పరిశీలించారు గ్రామాల్లో గేట్ వాల్ లీకేజీలు పైప్ లైన్ లీకేజీలను లేకుండా చూసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాచర్ల హరిబాబు గ్రిడ్ అధికారులు పాల్గొన్నారు

# వేములవాడ వార్త



# తప్పుల తడకగా బీసీ సర్వే

**బీఆర్ఎస్ నాయకులు వీర్లపల్లి రాజు**


చందుర్తి,ఫిబ్రవరి 6:



ప్రభాతవార్త తప్పుల తడకగా బీసీ సర్వే నిర్వహించారని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు ఈర్లపల్లి రాజు అన్నారు. చందుర్తి లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం ఎన్నికలకు ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీల రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ అమలను తుంగలో తొక్కిందని అన్నారు. ఉద్దేశపూర్వకంగానే బీసీ జనాభాను తగ్గించి చూపారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అవకాశ వాద రాజకీయాలకు తెరలేపుతుందని తెలిపారు. చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్ల అమలు చేస్తేనే అన్నింట్లో బీసీలకు రిజర్వేషన్లు అమలవుతాయని అన్నారు. తప్పుల తడకగా నిర్వహించిన సర్వే వల్ల జనాభా ప్రాతిపదికన దక్కాల్సిన రిజర్వేషన్ల అమలు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 56 ఉన్న బీసీలు తాజాగా నిర్వహించిన సర్వేలో తగ్గించి చూపడాన్ని బీసీలను రాజకీయ కుట్రలో భాగంగానే అణిచివేయడమన్నారు,

# బీసీ సాధికారిక సంఘం మండల అధ్యక్షులుగా వెంకన్న

చందుర్తి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



చందుర్తి మండల బీసీ సాధికారిక సంఘం అధ్యక్షులుగా ముద్రకోల వెంకన్న నియామకమయ్యారు, బీసి సాధికారిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ గురువారం వెంకన్నకు నియామక పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా ముద్రకోల వెంకన్న మాట్లాడుతూ బీసీల ఐక్య సాధన కోసం, హక్కుల కోసం పోరాడుతామని అన్నారు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు సత్తా చాటాలన్నారు, అలాగే మండల ప్రధాన కార్యదర్శిగా అడగట్ల ఆనందం ను నియమించారు.

# రాజన్న సేవలో జబర్దస్త్ హీరో సుడిగాలి సుధీర్, ఆటో రాం ప్రసాద్

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని గురువారం జబర్దస్త్ హీరోలు సుడిగాలి సుధీర్, ఆటో రాం ప్రసాద్లు దర్శించుకున్నారు. స్వామి వారికి మొక్కులు చెల్లించుకొని గర్భాల యంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ప్రొటోకాల్ సిబ్బంది ఉన్నారు.

# తల్లిదండ్రులను వృద్ధాప్యంలో పట్టించుకోకపోతే చర్యలు తప్పవు

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**- కుమారులు పట్టించుకోవడం సిపికి ఫిర్యాదు**

ముత్తారం, ప్రభాతవార్త.



కని, పెంచి, పోషించి, ప్రయోజకులుగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో పట్టించుకోకపోతే చట్టపరంగా చర్యలు తప్పవని రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ హెచ్చరించారు. ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన గుజ్జుల సాయిలు చిలకమ్మ అనే ఇద్దరు వృద్ధ దంపతులు తమ కుమారులు తమను పట్టించుకోవడం లేదని, కనీసం నిత్యవసర సరుకులు కూడా సమకూర్చడం లేదని రామగుండం కమిషనరేట్‌లో పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. తమకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలని, అందులో పెద్ద కొడుకు మల్లికార్జున్ ఆర్మీలో ఉద్యోగం చేస్తున్నాడని, ఇతనిపై 2 ఎకరాల పొలం, చిన్న కొడుకు రమేష్ విద్యుత్ వాఖలో లైన్‌మెన్‌గా పని చేస్తున్నాడని, అతని పేరుపై ఒకటిన్నర ఎకరాల భూమిని తాము రిజిస్ట్రేషన్ చేశామని, ఆ పొలం కొనే సమయంలో 10లక్షల వరకు అప్పు అయ్యిందని తెలిపారు. తాము అప్పు కట్టే పరిస్థితుల్లో లేమని, తమ కుమారులు తమ గురించి పట్టించుకోవడం లేదని, కనీసం నిత్య అవసరాల నిమిత్తం ఖర్చులు కూడా చూసుకోవడం లేదని సిపికి వివరించారు. దీంతో వారి సమస్యను తెలుసుకున్న సిపి వారి కుమారులను పిలిపించి,సమస్య చట్ట ప్రకారంగా పరిష్కరించేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తల్లిదండ్రులు పిల్లల్ని ఎంతో కష్టపడి పెంచుతారని, అలాంటి తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకునేలా పార్లమెంట్‌లో చట్టం ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులను వృద్ధాప్యం వారి పిల్లలు ఏ లోటు రాకుండా చూసుకోవాలని రామగుండం సిపి సూచించారు.

# మంథని లో మహనీయుల చరిత్రను చాటుదాం

**-విగ్రహాలు,వీధులకు పేర్లు పెట్టి గౌరవిద్దాం**

**- మాజీ ఉపసర్పంచ్ ఇనుముల**

మంథని ప్రభాతవార్త :



మంథని మున్సిపల్ పరిధిలో ప్రజా ప్రతినిధులుగా, స్వాతంత్ర సమర యోధులుగా, తెలంగాణ ఉద్యమ కారులుగా సేవ చేసి, మంథని కీర్తిని విశ్వవ్యాప్తం చేసి అమరులైన వారిని పార్టీలకు అతీతంగా వారి విగ్రహాలు, పేర్లపై పట్టణంలోని పలు వీధులకు, రోడ్లకు నామ పలక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతూ మంథని మాజీ ఉప సర్పంచ్ ఇనుముల సత్యనారాయణ మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ మనోహర్ కు గురువారం వినతిపత్రం అందించారు. చారిత్రక నేపథ్యం కలిగిన మంథని పట్టణం ఎందరో మహనీయులను ప్రజలకు అందించిన చరిత్ర ఉందనీ . కాగా గత పాలకులు,స్థానిక సంస్థల పాలకులు ఈ ప్రాంతానికి సంభందం లేనివారిని, మంథని పట్టణానికి సేవలు చేయని వారిని, ఇక్కడ ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కాని వారి విగ్రహాలు, పలు వీధులకు వారి పేర్లను పెట్టి అసలైన మంథని మహనీయుల చరిత్రను మరుగున పడేసిన పరిస్థితి ఇక్కడ నెలకొందన్నారు. ప్రస్తుతం మంథని నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర ఐ. టి.శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక శ్రద్ధతో మంథని పట్టణ అభివృద్ధి కోసం,సుందరీకరణ కోసం మంజూరు చేసిన కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో మున్సిపల్ పరిధిలోని పలు రోడ్లకు, వీధులకు, పలు కూడళ్ళలో మంథనికి సేవ చేసి, పట్టణ చరిత్రను విశ్వ వ్యాప్తం చేసి అమరులైన మహనీయుల చరిత్రను గుర్తు చేసుకొనే విధంగా వారి విగ్రహాలు, వారి పేర్లను పెట్టాలని ఆయన కోరారు. దీనిలో భాగంగా మొదటగా మంథని ప్రాంతానికి అనేక ఏండ్లు ప్రాతినిధ్యం వహించి, , అజాత శత్రువుగా పేరుగాంచిన మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు చరిత్రను భావితరాలకు తెలిసే విధంగానే కాకుండా మంథని నియోజకవర్గం ప్రధాన మండలాలకు, కాళేశ్వరం, మహారాష్ట్ర, ఛత్తిస్ ఘడ్ వంటి రాష్టాలకు వెళ్లే వారికి ప్రధాన రహదారిగా ఉన్న మంథని పాత పెట్రోల్ బంక్ కూడలిలో అసెంబ్లీ ఎదురుగా ఉన్న జాతిపిత గాంధీ విగ్రహం మాదిరిగా స్వర్గీయ శ్రీపాద రావు పెద్ద విగ్రహాన్ని పాత పెట్రోల్ బంక్ కూడలిలో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలనీ కోరారు. అదేవిధంగా మంథని మున్సిపల్ పరిధికి చెంది ఎమ్మెల్యేగా ఎన్నికయిన గడిపెల్లి రాములు , సి. ఎన్. రెడ్డి , ఎమ్మెల్సీ గా ఎన్నికైన గీట్ల జనార్ధన్ రెడ్డి , గులుకోట శ్రీరాములు , పనకంటి కిషన్ రావు , సువర్ణ ప్రభాకర్ , చొప్పకట్ల చంటయ్య,రఘునాథ్ కాచే తో పాటు మురళీధర్ కాచే , తమ్మనబట్ల దామోదర్ , రాంపెల్లి కిష్టయ్య, మోతేరామ్ రాజేశ్వర్ రావు,సంజీవ్ రావు ,ఎలిశెట్టి సీతారామ్ , అవధానుల కిష్టయ్య , దేవళ్ళ రాజేశ్వర్ రావు, ఎం. గణపతి , సి. గణపతి రావు ,గట్టు రామన్న, ఎస్. నరసింహులు, వెంకట రాజన్న,నరహరి వంటి మహనీయులను గౌరవించుకోవాలనీ ఆయన కోరారు. అదేవిధంగా మంథని పట్టణంలో ప్రజా ప్రతినిధులు గా ఎన్నికయిన బయ్యగారి విఠల్ , ముక్కా వీర రాఘవులు , కొమురవెల్లి మహాదేవ్ , దొంతుల రాజలింగయ్య ,అంబేద్కర్ నగర్ కు చెందిన వేల్పుల రాజయ్య , విశ్వ బ్రాహ్మణ వీధికి చెందిన జంబోజు రాజయ్య , గొబ్బూరి సత్యం రాజ్ , మాదాసి రాములు , సిలివేరి రాజయ్య , కవి తాటికొండ రాజయ్య గౌడ్ , తాటి వెంకటి, వొడ్నాల సమ్మయ్య , బోయిని శంకరయ్య , నక్క బలరామ్ ,తెలంగాణ అమరుడు గుండా నాగరాజు, మంథని మాజీ వార్డుసభ్యులు వినోద్ కుమార్ జావర్ (లడ్డు బాయ్ ), ఉప్పట్ల సత్యం,సామాజికవేత్తలు అశోక్ కుమార్ నాయుడు ,బాపు గౌడ్ వంటి వారినీ మనం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందనీ ఆయన పేర్కొన్నారు. కావున మంథని పట్టణ మహనీయుల చరిత్రను మనం మననం చేసుకొంటు భావి తరాలకు అందించే విధంగా చర్యలు తీసుకొని అమరులైన వారిని నిత్యం స్మరించే విధంగా పలు వీధులకు, కొత్తగా నిర్మాణం అవుతున్న రోడ్లకు వారి పేర్లు పెట్టే విధంగా మున్సిపల్ రికార్డుల్లో నమోదు చేయాలని కోరారు .అదేవిధంగా మున్సిపాలిటీ నిధులతో అవసరం ఉన్న చోట మహనీయుల విగ్రహాలు, , రోడ్లకు మహనీయుల పేరిట బోర్డులు, స్వాగత అర్చిలు ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని పనులు చేపట్టాలని వినతిపత్రంలో అధికారులను కోరారు.

# ఎస్సీ, ఎస్టీ కేసుపై ఓడేడులో ఎసిపి విచారణ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన భీముని కవిత ముత్తారం పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ కేసు ఫిర్యాదుపై గోదావరిఖని ఎసిపి మడత రమేష్ గురువారం విచారణ చేపట్టారు. బుధవారం గ్రామంలో ఎల్లమ్మ బోనాలు జరుగుతుండగా గ్రామానికి చెందిన దాసరి అఖిల్ సాయి అనే వ్యక్తి దాసరి పురుషోత్తంతో గొడవ పడ్డాడని, దీంతో తన భర్త భీముని నగేష్ గొడవ వద్దంటూ సద్దుమణిగించే ప్రయత్నం చేశాడని ఫిర్యాదులో తెలిపింది. అయితే తన భర్త నగేష్ బుధవారం ఇంటి వద్ద ఉండగా పాత గొడవలు మనస్సులో పెట్టుకొని అఖిల్ సాయి గ్రామానికి చెందిన కందుల ఓదెలు ఫోన్ నుంచి తన భర్తకు ఫోన్ చేసి బూతులు తిట్టాడని పేర్కొంది. దీంతో తన భర్త ఫోన్ కట్ చేసి అఖిల్ సాయి ఇంటి వద్దకు వెళ్లి తనను ఎందుకు తిడుతున్నావని అడుగగా, అఖిల్ సాయి తన బొడ్డులో ఉన్న కల్లు గీసే కత్తితో పథకం ప్రకారం తన భర్తపై దాడి చేసి కుడివైపు మెడ భాగంలో గాయం చేశాడని, దీంతో తాను విషయం తెలుసుకొని తన భర్తకు స్థానికంగా ఆర్‌ఎంపి వద్ద ప్రథమ చికిత్స చేయించానని తెలిపింది. తన భర్తపై దాడి చేసిన అఖిల్ సాయిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి ఫిర్యాదు చేసింది. కాగా, కవిత ఫిర్యాదుతో గోదావరిఖని ఎసిపి మడత రమేష్ ఈ కేసుపై గురువారం



ఓడేడులో విచారణ ప్రారంభించారు. బాధితున్ని, ఫిర్యాదురాల్ని, దాడి చేసిన వ్యక్తితోపాటు పలువురిని ఎసిపి విచారించి, వివరాలను నమోదు చేసుకున్నారు. త్వరలో తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎసిపి తెలిపారు.

# మంథని వార్త



# వార్త రీజనల్ మేనేజర్ జాగు వెంకట రత్నం జన్మదిన వేడుకలు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం సెంటినరీ కాలనీలో వార్త దినపత్రిక రీజనల్ మేనేజర్ జాగు వెంకట రత్నం జన్మదిన వేడుకలు నిర్వహించారు. రామగిరి మండల వార్త రిపోర్టర్ నేరెళ్ల ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జన్మదిన వేడుకల్లో రామగిరి మండల పాత్రికేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జాగు వెంకటరత్నం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్త దినపత్రికకు పూర్వవైభవం తీసుకు రావడంలో ఆర్ ఎం రత్నం సఫలీకృతుడయ్యాడని,ప్రముఖ పత్రికలకు దీటుగా వార్తాపత్రికను పబ్లిష్ చేస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వార్త దినపత్రికకు వారు చేస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. సీనియర్ పాత్రికేయులు బుర్ర తిరుపతి,పివి రావు,కోండ్ర సుకుమార్, చిందం రమేష్,జీకే రాజు, పోలు మధుకర్,సిద్ధం సన్నీ పాల్గొన్నారు.

# కావటి సతీష్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్

మంథని ప్రభాతవార్త:



మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన కావటి సతీష్ కుమార్ కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ రేట్ లభించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో ఆచార్య కిషన్ రావు పర్యవేక్షణలో ఒగ్గు మందెచ్చు కళారూపాల సాహిత్యం సమ పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్నాడు. సతీష్ ప్రాథమిక విద్యాభ్యాసం మంథనిలో పూర్తిచేసి పీజీ ఎంప తెలుగు ఎంట్రన్స్ లో ఐదవ ర్యాంకు సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ పూర్తి చేసి పిహెచ్ డి కూడా సాధించాడు. 10 జాతీయ సెమినార్లు ఐదు అంతర్జాతీయ సెమినార్ లలో పత్ర సమర్పణ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఓయూ జేఏసీ అధ్యక్షుడిగా పోరాటం చేసి తెలంగాణ సాధనకు ఎంతో కృషి చేసి పోలీస్ కేసులను కూడా ఎదుర్కొన్నారు. గ్రామీణ ప్రాంత నిరుపేద ఒగ్గు కళాకారుల కుటుంబానికి చెందిన స్వర్గీయ కావటి మల్లయ్య రాజమ్మ దంపతులకు ఆరుగురు సంతానంలో సతీష్ ఐదవ సంతానం. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని నిరూపించాడు ఒగ్గు కథకుల కుటుంబంలో జన్మించి ఒగ్గు కథలోనే పీహెచ్డీ చేసిన మొట్టమొదటి వ్యక్తిగా గుర్తింపు సాధించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన చదువుకు సహకరించిన తన తల్లిదండ్రులు, అక్క బావ లకు, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ప్రొఫెసర్లు ఆచార్య కిషన్ రావు, సాగే కమలాకర్ శర్మ, కాసిం, సూర్య ధనుంజయ్, రఘు, విజయలక్ష్మి, వైస్ ఛాన్సులర్ నిత్యానందరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. కావటి సతీష్ కు డాక్టరేట్ రావడం పట్ల ఓయూ జేఏసీ నేతలు స్నేహితులు బంధువులు, ఒగ్గు కళాకారులు, కన్నాల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎంపిడిఓ సమావేశం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ సురేష్ పంచాయతీ కార్యదర్శులతో గురు వారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్‌లో లబ్ధిదారులకు సంబంధించి వారికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మండలంలోని గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్

గొల్లపల్లి ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభాను తగ్గించి అగ్రవర్ణాల జనాభాను పెంచి బీసీ లను అణచివేయాలన్న లక్ష్యంతో కులగణన పేరుతో బీసీలను కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఒరగంటి భార్గవ్ రాం అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ గణన అనేది ఒక బూటకమైన సర్వే అని రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల పైగా బీసీ జనాభాను తగ్గించి చూపించారని దీన్ని బట్టి చూస్తే అగ్రవర్ణాల అధికారం కోసమే బీసీలను తప్పుదోవ పట్టిస్తున్నారని అర్థమవ ్రతుందన్నారు. 2014లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరోజులోనే చేసిన ఇంటింటి సర్వేలో 61 శాతం బీసీలు ఉన్నారని నివేదిక ఇచ్చారన్నారు జనాభా పెరగడం చూశాం కానీ తగ్గడం అంటూ మొట్టమొదటిసారి కాంగ్రెస్ ప్రభుత్వం లోనే చూపిస్తున్నామని బిసి కులగణ ను రద్దుచేసి తిరిగి మళ్లీ నిర్వహించాలన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం జనాభా దామశ ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ హక్కుల కోసం పోరాడుతున్న తీన్మార్ మల్లన్న అభినందిస్తు బీసీ సంక్షేమ సంఘం తరఫున పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒరగంటి భార్గవరాం జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ శాఖ ప్రచార కార్యదర్శి, బంగుడపు తిరుపతి గొల్లపల్లి బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు, కాళ్ల రాజయ్య ముదిరాజ్ జిల్లా కార్యదర్శి, కందుకూరి తిరుపతి, సాన స్వామి, ఒరగంటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త

## మంచి విద్య కోసం ప్రభుత్వ కళాశాలలో చేరండి

**జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య**

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025 26 ప్రవేశాల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపక బృందం చిల్వ కోడూరు ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కళాశాల గురించి వివరించారు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు పదివేల రూపాయల స్కాలర్షిప్ ప్రభుత్వ అందిస్తుందని అంతే కాకుండా ఈ సంవత్సరము నుండి విద్యార్థులకు ఎంసెట్ కోచింగ్ నిర్వహిస్తున్నామని మా కళాశాలలో చదివిన విద్యార్థులు ప్రభుత్వ జేఎన్టీయూ కళాశాలలో సీట్లు పొందారని అలాగే 90 శాతం ఉత్తీర్ణత సాధించార ని విద్యార్థులకు వివరించారు.కళాశాలలో స్పోర్ట్స్, గేమ్స్ ,కల్చరల్ ప్రోగ్రామ్ సైతం నిర్వహిస్తామని క్రమశిక్షణతో కూడిన కళాశాలలో విద్యార్థులు చేరి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, కళాశాల లెక్చరర్స్ రాంప్రసాద్ ,సంతోష్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

# ధర్మారంలో ముందస్తు నులి పురుగుల నివారణ అవగాహన సదస్సు

ధర్మారం ప్రభాతవార్త:

ధర్మారం మండల ధర్మపురి ధర్మారంలో పరిధిలో సోమవారం రోజున నిర్వహించబోవు ఎన్ డి డి ప్రోగ్రాం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం గురించి ధర్మారం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ ఆఫీసులో మండల స్థాయి అధికారులతో టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనుదీప్, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించడం జరిగినది. ఎన్ డి డి ప్రోగ్రాం లో భాగంగా సోమవారం రోజున ధర్మారం మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు,కళాశాలలోని మరియు అంగన్వాడి బడులలో 1నుండి 19 సంవత్సరంల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రజలు తప్పకుండా తమ పిల్లలను పదో తారీకు ఫిబ్రవరి నాడు తప్పకుండా స్కూల్ పంపించి ఆల్బెండజోల్ మాత్రను మింగించాలని తెలియజేయడమైనది. డాక్టర్ అనుదీప్ పంచాయతీ కార్యదర్శులను ఉద్దేశించి మాట్లాడుతూ 8వ తారీకు ఫిబ్రవరి మరియు తొమ్మిదో తారీకు ఫిబ్రవరి 2025 రెండు రోజులలో సాయంత్రం తప్పకుండా గ్రామంలో చాటింపు వేయిస్తూ ప్రజలకు ఈ కార్యక్రమం గురించి చైతన్యం కలిగించేలా కృషి చేయాలని కోరడమైనది. పిల్లలకి ఆల్బెండజోల్



మాత్రను మింగించడం వలన ఎలాంటి దుష్పరినామాలు ఉండవని డాక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనుదీప్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీ ఓ రమేష్,ఎం.ఈ.ఓ ప్రభాకర్, పిహెచ్ఎన్ విజయ లలిత, హెచ్ఈఓ నరసింహారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ దామోదర్ రెడ్డి మరియు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగినది.

## బీసీలకు వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్

**-బిఆర్ఎస్పార్టీ రాష్ట్ర బీసీ సెల్ నాయకులు కచ్చు కొమురయ్య**

గొల్లపల్లి ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన బీసీ కులగణనను అసంబద్ధంగా నిర్వహించి బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని బీసీలు మేల్కోవాలని బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర నాయకులు కచ్చు కొమురయ్య అన్నారు. వారు మాట్లాడుతూ ఏరు దాటాక తెప్ప తగిలేసిన చందంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహారం ఉందని ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీ కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆగ మేఘాల మీద బీసీ కులగణన చేపట్టి బీసీల జనాభాను తగ్గించి ఒక వర్గం వారి జనాభాను పెంచి వారి కుట్రలను బహిర్గతం చేశారన్నారు ఉద్దేశపూర్వకంగానే బీసీ జనాభాను తగ్గించారని అగ్రవర్ణ కులాల జనాభాను పెంచుకొని లబ్ధి పొందే విధంగా ప్రయత్నిస్తు న్నారన్నారు. లక్షలాదిమంది బీసీల వివరాలను తీసుకోకుండానే సర్వేను పూర్తి చేశారని ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే కుల గణన రద్దుచేసి తిరిగి మళ్ళీ కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు.బీసీ హక్కుల కోసం పోరాడుతున్న తీన్మార్ మల్లన్నకు పూర్తి మద్దతు ఇస్తున్నామని అన్నారు.

# నులి పురుగుల నివారణ పై అవగాహన కల్పించాలి

ఎండపల్లి, ప్రభాతవార్త:



నులి పురుగులు నివారణ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వైద్యులు లవకుమార్ పేర్కొన్నారు.గురువారం వెల్గటూర్, ఎండపల్లి మండల పరిధిలోని అంబారీ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల ఆధ్వర్యంలో వెల్గటూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాబోయే 10 తేదీన జరగవలసిన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ టాబ్లెట్ల పంపిణీ పై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు లవ కుమార్ స్వరూప లు మాట్లాడుతూ.10వ తేదీన వెల్గటూర్ ఎండపల్లి మండలాలలో గల పాఠశాలల్లో అంగన్వాడి కేంద్రాలలో జూనియర్ కాలేజీలలో 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు,అలాగే 1 సంవత్సరం నుంచి 2 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు సగం మా త్ర పొడిచేసి నీళ్లలో కలిపి లేదా పాలలో కలిపి వేయవలెను.అలాగే సంవత్సరాల నుండి 3 సంవత్సరాల పిల్లలకు ఒక ,మాత్ర పొడిచేసి నీళ్లలో లేదా పాలలో కలిపి వేయవలెను ,3 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు పిల్లలకు ఒక మాత్రను నమిలించి మింగించవలెను.ఒకవేళ ఏదేని అనారోగ్య కారణాల చేత వేసుకోకుండా ఉన్నట్లయితే, ఫిబ్రవరి 17 న తేదీన జరిగే మాప్ అప్ డే రోజున తప్పిపోయిన పిల్లలతో కలిపి వేయించవలెను.అని, నులిపురుగుల బారిన పడిన పిల్లల్లో ఆకలి మందగించడం రక్తహీనత కడుపునొప్పి వంటి లక్షణాలు ఉండ వచ్చని, పాఠశాలకు విద్యార్థులు గైర్హాజరు అయ్యే అవకాశం ఉంటుందని, తద్వారా ఆల్బెండజోల్ మాత్రలు మింగించినట్లైతే పిల్లల ఆరోగ్యంతో పాటు పాఠశాలల్లో హాజరు శాతాన్ని కూడా పెంచవచ్చని ,నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని అన్ని శాఖల అధికారులు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ వెల్గటూర్ తహశీల్దార్ శేఖర్ మండల విద్యాధికారులు ప్రభాకర్ ,రామచంద్రం అలాగే సిహెచ్ఓ జగన్నాథం, సూపర్వైజర్స్ మనోరమ ,శ్రీనివాస్ చంద్ర లీల , ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం

అధ్యక్షులు గా రామగిరి వెంకటేష్

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండలంలోని గుల్లకోట గ్రామంలో అంబేద్కర్ సంఘం (మాదిగ) నూతన కమిటీని ,కుల సంఘ సభ్యుల అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరి గింది, అధ్యక్షులుగా రామగిరి వెంకటేష్ , ప్రధాన కార్యదర్శిగా జం గిలి లక్ష్మణ్,ఉపాధ్యక్షులుగా ఉప్పులేటి లచ్చయ్య కోశాధికారిగా ఒరగంటి నగేష్, కార్యదర్శిగా జంగిలి రమేష్ , గౌరవ అధ్యక్షులుగా జంగిలి లచ్చయ్య చుంచు లింగయ్య ముఖ్య సలహాదారులుగా చెంచు మల్లేష్ చుంచు కిస్మత్ సలహాదారులుగా ఉప్పులేటి సాయికిరణ్ రామగిరి ఆశయ్య ప్రచార కార్యదర్శిగా కల్లేపల్లి మహేష్ కార్యవర్గ సభ్యులుగా ఒరగంటి లచ్చయ్య రామగిరి నవీన్ ఉప్పులేటి రాజేశం రామగిరి చంద్రయ్య దావుల మల్లయ్య చెంచు రాజేశం చుంచు నగేష్ దావుల మల్లేశం దావూల సునీల్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది,

## గుల్ల కోటలో ఘోర రోడ్డు ప్రమాదం

ఎండపల్లి,ప్రభాతవార్త:

ఎండపల్లి మండలం గుల్లకోట లో ఐకెపి కేంద్రం సమీపాన జగిత్యాల రాజారాంపల్లి రహదారిపై గురువారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ఒకరు మృతి చెందారు.స్థానికుల సమాచారం ప్రకారం జగిత్యాల వైపు వెళ్తున్న టిప్పర్ రాజారాం పల్లి వైపు ద్వి చక్ర వాహనం పై వస్తున్న వ్యక్తిని వేగంగా ఢీకొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో ద్వి చక్ర వాహనంపై నుంచి రోడ్డు పై పడిన వ్యక్తి పై నుంచి టిప్పర్ వెళ్లటంతో తల మొండెం వేరు కావడంతో ప్రమాద స్థలం రక్త పాతంగా మారింది.ప్రమాదానికి గురైన వ్యక్తి ఎవరనేది పరిశీలించగా రాజారాంపల్లిలోని పెట్రోల్ బంకు లో పని చేసే వ్యక్తి ఎండ పల్లి మండల కేంద్రానికి చెందిన చీకటి వెంకటేష్ గా తెలిసింది. సమాచారం అందుకున్న వెల్గటూర్ ఎస్సై ఉమా సాగర్ ఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పోస్ట్ మార్టం కోసం జగిత్యాల ఆసుపత్రికి తరలించి వివరాలు సేకరిస్తున్నారు.కాగా రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

## అంబేద్కర్ విగ్రహా పాలాభిషేక కార్యక్రమానికి తరలిరండి

ధర్మారం ప్రభాతవార్త:

ధర్మారం మండలం ధర్మపురి ఫిబ్రవరి శుక్రవారం రోజు నతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజున మాదిగల న్యాయమైన కోరిక ఏబిసిడిల వర్గీకరణను అమలు చేస్తూ తొమ్మిది శాతం నిర్ణయించినందున ధర్మారం మండల కేంద్రంలో శుక్రవారం రోజున డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరవుతున్నారని మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, కవులు, కళాకారులు, మహిళలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉదయం 10 గంటలకు ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా కు చేరుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏదుల్ల అంజయ్య తెలిపారు.

# ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హ ర్ష**
**-త్రాగు నీటి సరఫరాపై సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:




మిషన్ భగీరథ ద్వారా వేసవి కాలంలో ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలని, దీనికి అనుబంధంగా ఎక్కడ ఇబ్బందులు రాకుండా ముందుగానే చెక్ చేసి పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలను జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష త్రాగు నీటి సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. మన జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా త్రాగు నీటి సరఫరా లో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, ఇబ్బందులు తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాబోయే వేసవి కాలంలో నీటి సరఫరా సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల పై నివేదిక ముందుగానే అందించాలని కలెక్టర్ తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఇంట్రాలో లీకేజీ, మరమ్మత్తు వంటి పనులు ఏవైనా ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఏదైనా ఆవాసాలకు గ్రిడ్ వాటర్ అందడం లేదా వంటి వివరాలను మండలాల వారీగా కలెక్టర్ తెలుసుకున్నారు. నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ నీటి వనరుల ప్రాజెక్టు లలో త్రాగు నీరు సరఫరాకు వీలుగా వాటర్ లెవల్స్ మెయిన్టెన్ చేయాలని, దీనికి సంబంధించి సమాచారం ఎప్పటికప్పుడు తనకు అప్డేట్ చేస్తూ ఉండాలని అన్నారు. త్రాగు నీటి సరఫరా సంబంధించి లీకేజిలు, పంప్ మరమ్మత్తు ఏవైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని అన్నారు. మిషన్ భగీరథ నిర్వహణకు సంబంధించి ఏవైనా పనులు చేపట్టాల్సి ఉంటే వెంటనే ప్రతిపాదించి ఈనెల 12 తారీఖు లోపు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలంలో త్రాగునీటి సరఫరా ఏ ఆవాసాలకు ఇబ్బంది అవుతుంది వివరాలు తెలుసుకొని, అక్కడ చేపట్టాల్సిన చర్యల పై నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా లీకేజీ లను ఎప్పటికప్పుడు అరి కట్టేలా చర్యలు తీసుకోవాలని, నీటి వృధాను నివారించాలని అన్నారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో సుల్తానాబాద్ మున్సిపాలిటీపై సమీక్షిస్తూ పట్టణంలో పురోగతిలో ఉన్న 3 ఓవర్ హెడ్ ట్యాంకుల నుంచి నీళ్ళు తీసుకునేలా పనులను పూర్తి చేసి ఫిబ్రవరి 28 నాటికి వాటి నుంచి త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఈఈ ఇంట్రా గంగాధర శ్రీనివాస్, ఈఈ గ్రిడ్ పూర్ణచందర్, డిఈలు, ఎఈలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి
# సప్తదశ బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన జమ్మికుంట ఆలయం

**నేటి నుండి ఈ నెల 12 వరకు**
**స్వామి వారి ఉత్సవాలు**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



నేటి కలియుగంలో ప్రత్యేక్ష దైవంగా భక్తకోటికి, యావత్తు భూ ప్రపంచం మీద నిత్యం దర్శనమిస్తున్న భక్తకోటి కొంగు బంగారం, శ్రీ వెంకటేశ్వర స్వామి సప్తదశ (17వ) మహా బ్రహ్మోత్సవాలు తెలంగాణ గడ్డపై ముక్కోటి దేవతలకు పుట్టినిల్లుగా బాసిల్లుతున్న, కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఏడోవ తేది శుక్రవారం నుండి ఈ నెల 12వ తేది వరకు, అంగరంగ వైభవంగా శ్రీ పద్మావతి గోదాసమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించడానికి ఆలయ వేల్ఫేర్ కమిటీ సకల సౌకర్యాలను ఏర్పాటు చేసింది. ఆలయ డింగరి వేణుగోపాలచార్యులు, డింగరి హరీకృష్ణ మాచార్యులు, భద్రాద్రి కొత్తగూడెం, కరీంనగర్ ప్రాంతాల నుండి మరో పది మంది ఋత్వికుల చేతుల మీదుగా ఈ బ్రహ్మోత్సవాలు నిర్వహిం చనున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం స్వామివారి మూల విరాట్‌కు ఉత్సవ ఆరంభ స్వపనము (అభిషేకం), అలంకరణ, నివేదన, హారతి, సాయంత్రం 5.30 ని॥లకు సాముహిక శ్రీ విష్ణు సహస్ర పారాయాణం, ఆరాధన, హారతి, ఉత్సవ అనుజ్ఞ, విశ్వక్‌సేన ఆరాధన, పుణ్యవచనం, రక్ష బంధనం, ఋత్విక్ వరణ, మత్సగ్రహణం, అంకుర్పారణ, నివేదన, హారతితో ఉత్సవాలు ప్రారంభమవుతాయని హరికృష్ణా మాచార్యులు ప్రభాతవార్తకు వివరిం చారు. 8వ తేది శనివారం ఉదయం 6గంటలకు ప్రత్యేక పూజలతో పాటు ఆరాధన, బాలబోగం, మంగళశాసనం, శాత్తుమొఱ్ఱై, గోపూజ, ధ్వజరోహణం, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ట, హోమంలు, పుర్ణాహుతితో పాటు హనుమత్ వాహన సేవ ఉంటుందన్నారు. 9వ తేది ఆదివారం స్వామివారి ప్రత్యేక పూజలతో పాటు మహా సుదర్శన నారసింహా యజ్ఞం, స్వామి వారికి పండ్లతో తులభారం, అనంతరం స్వామి వారికి పెండ్లి కొడుకుగా తయారుచేసి ఎదురుకోళ్ల ఉత్సవం జరుగనుందని తెలిపారు. 10వ తేది సోమవారం బ్రహ్మోత్సవాలలో ప్రత్యేక పూజలు అనంతరం స్వామి అమ్మవార్ల తిరు కళ్యాణ మహోత్సవం, ప్రత్యేక గరుడవాహన సేవ నిర్వహించారు. 11వ తేది మంగళవారం బ్రహ్మోత్సవాల ప్రత్యేక పూజలతో పాటు స్వామి అమ్మవార్లకు లక్ష మల్లెలు, తులార్చన జరుగుతుందన్నారు. 12వ తేది బుధవారం రోజున బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారికి మహాపుర్ణాహుతి, బలిహారణం, చక్రస్నానం నిర్వహించడం జరుగుతుందని హరికృష్ణమాచార్యులు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలలో అన్ని పూజలలో పాల్గొన్న భక్తులు స్వామి వారికి 2016 రూపాయలు చెల్లించి, తమ గోత్ర నామాలను తెలియపర్చి, కళ్యాణ మహోత్సవంతో పాటు అన్ని పవిత్ర పూజలలో పాల్గొనాలని ఆలయ కమిటీ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఆకాశమంత పందిళ్లు వేసి, భూదేవంత పీటలపై కార్యక్రమాల నిర్వహాణకు శ్రీకారం చుట్టారు. ఈ బ్రహ్మోత్సవాలకు కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని అనేక ప్రాంతాలతో పాటు జయశంకర్ భూపాలపల్లి, హన్మకొండ, పర్కాల ప్రాంతాల నుండి బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హజరుకానున్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని విధాల ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు.

# రోడ్డుని విస్తరించాలను కోరుతూ మంత్రికి వినతి

కోరుట్ల, ప్రభాతవార్త:

కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ గారి ప్రత్యేక విజ్ఞప్తి మేరకు జాతీయ రహదారి 368తీ సూర్యాపేట నుండి సిరిసిల్ల వరకు ప్రపోజల్‌ను వేములవాడ నుండి కోరుట్ల వరకు విస్తరించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ రోడ్డు విస్తరణ వల్ల ఈ రహదారి వెంబడి ఉన్న తెలంగాణలోని ప్రముఖ దేవాలయాలు వేములవాడ, కొండగట్టు, ధర్మపురి లు మరింత అనుసంధానమవుతాయన్నారు. నేషనల్ హైవే 63కి అనుసంధానం కలుగుతుందని, గతంలోనే ఈ ప్రతిపాదనలు చేసినట్లు మంత్రికి తెలిపారు.




## శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సేవలో జబర్దస్త్ నటులు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని గురువారం జబర్థస్త నటులు సుడిగాలి సుదీర్, ఆటో రామ్ ప్రసాద్ లు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాన్ని చిత్రపటాన్ని అందజేశారు.

## సిఎల్‌పి సమావేశంలో ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.



హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సిఎల్‌పి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీప దాస్ మున్షి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొనగా, వారితో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## డ్రోన్ సర్వేకు ప్రజలు సహకరించాలి

**-అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెటుపల్లి మున్సిపల్ పరిధిలో అమృత్ 2.0 క్రింద మాస్టర్ ప్లాన్ కొరకు డ్రోన్ ద్వారా చేపడుతున్న సర్వేకు పట్టణ ప్రజలు సహకరించాలని అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేకాధికారి గౌతమ్ రెడ్డి అన్నారు. సర్వే ఆఫ్ ఇండియా డిపార్ట్ మెంట్ వారిచే సర్వే నిర్వహించాలని ప్రభుత్వం అదేశించినందున అట్టి ఆదేశాల మేరకు పట్టణములో ప్రారంభమైన డ్రోన్ సర్వేను మున్సిపల్ ప్రత్యేక అధికారి తీ. గౌతమ్ రెడ్డి గురువారం ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణములో 50 సర్వే పాయింట్ లు గుర్తించామని, ఇట్టి సర్వే కు పట్టణ ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలోని అన్ని విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి.. పట్టణంలో పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పెండింగ్ లో ఉన్న పనులన్నీ పూర్తి చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ టి. మోహన్, మేనేజర్ వెంకటలక్ష్మి, టిపివో రాజేంద్రప్రసాద్, ఏఈ తిరుపతి, మీర్జా అజ్మతుల్లా బెగ్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్, శివ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీల ఐక్యతకు కృషి చేస్తాం

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:




బీసీ సాధికారిక సంఘం,తెలంగాణ వెనుకబడిన కులాల తరగతుల సంఘం కొండ దేవయ్య పటేల్,రాష్ట్ర గౌరవ,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ ల ఆధ్వర్యంలో వేములవాడలో ఏర్పాటు చేసిన బీసీ సాధికారిత సమావేశంలో తంగళ్ళపల్లి మండల బీసీ సాధికారత సంఘం అధ్యక్షులుగా కందుకూరి రామా గౌడ్,ప్రధాన కార్యదర్శిగా బండి దేవేందర్ యాదవ్ లను నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా రామ గౌడ్,బండి దేవేందర్ యాదవ్ లు మాట్లాడుతూ బీసీల ఐక్యత కోసం నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు.బీసీ సంఘం బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర,జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల శేఖర్ గౌడ్,యూత్ ప్రధాన కార్యదర్శి గుజే శివరాం,బీసీ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..